నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 5 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 75
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ షష్ఠి రా.9.07 వరకు, పూర్వాభాద్ర రా.9.36, వర్జ్యం ఉ.6.33 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.25 నుంచి 5.13 వరకు

## గ్రామాభివృద్ధిని విస్మరించిన
# గత సర్కారులు

● సమాజంలో వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోలేదు ● సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాల అంతరాలు తొలగట్లేదు ● ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయి ● కోవిడ్ సమయాన మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలందించాం ● గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు.



6 లో

## మహిళల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్న సీఎం

● రూ.35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపన ● మహిళా సాధికారిత కోసం రూ. 80 కోట్ల నిధులు మంజూరు ● షాద్ నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



3 లో

## ఘనంగా నేవీ విన్యాసాలు
### ఆసక్తిగా తిలకించిన ఏపీ సీఎం చంద్రబాబు

● హాజరైన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ ● సందర్శకులను ఆకట్టుకున్న హెలికాప్టర్ విన్యాసాలు, హాక్ యుద్ధవిమానాలు ● మంత్రముగ్దులను చేసిన నేవీ బ్యాండ్ సంగీత ప్రదర్శన ● నేవీడే ప్రదర్శనలో ఉత్కంఠ రేపిన ట్యాంకర్లు భారీ పడవలు ● ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశం -దాన్ని సద్వినియోగం చేసుకుందాం




5 లో

నేవీ డే ఉత్సవాల్లో భాగంగా విశాఖ సముద్రతీరంలో నిర్వహించిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు సహా ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు. సీఎం చంద్రబాబుకు నావికాదళ సిబ్బంది గౌరవ వందనం చేశారు.

## దశాబ్దాల సమస్యకు త్వరలో
# శాశ్వత పరిష్కారం



3 లో

● జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే ● రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి ● ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి ● రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విద్యాశాఖ తీసుకుంటానంటే
# అంతా ఆశ్చర్యపోయారు

● అంత రిస్క్ ఎందుకన్నారు ● ఈ శాఖలోని సమస్యలు పరిష్కరించడానికి ఐదు సంవత్సరాలు చాలవన్నారు ● అయినా ఈ పరీక్షలో గెలవాలనుకున్నాను ● కష్టపడుతున్నాను విజయం సాధిస్తాను ● మంగళగిరిలో మొదట ఓడిపోయాను ● కష్టపడ్డాను, గెలిచాను

ఏ శాఖ తీసుకోవాలని అనుకుంటున్నావు.. ఏ శాఖపైన ఇంట్రస్టు ఉంది. అని సీఎం చంద్రబాబు నన్ను అడిగారు. అందుకు విద్యా శాఖను తీసుకోవలనుకుంటున్నాను. నన్ను విద్యా శాఖ మంత్రిని చేయాలని సీఎంను కోరాను. అప్పుడు సీఎం చంద్రబాబు ఆశ్చర్య పోయారు. విద్యా శాఖ చాలా కష్టమైంది. ఎందుకు అంత కష్టమైన విద్యా శాఖ నీకు, చాలా రిస్కో కూడుకున్నది. అని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యా శాఖ పరిధిలో చాలా సంఘాలు ఉంటాయి.



2 లో

## సేవా సంస్థలకు సంపూర్ణ
# సహకారం



3 లో

● విద్య, వైద్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం విశేష కృషి ● మహావీర్ అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న సామాజిక సంస్థలకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన శంషాబాద్ రోడ్ లోని సిటాడెల్ కన్వెన్షన్ లో 30వ ఇంటర్నేషనల్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## రైతు భరోసాకు
# ఆమోద ముద్ర


● కౌలు రైతులకు 12వేలు ● ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సహాయం ● రైతు భరోసా ఎకరాకు 12 వేలు ● జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ ● రాళ్లు, రప్పలకు, రోడ్లకు, వెంచర్ భూములకు రైతు భరోసా ఇవ్వం ● సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) పేరుతో 12000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్య క్షతన సచివాలయంలో శని వారం నిర్వహించిన కేబినెట్ సమావేశం ముగిసింది.



3 లో

## అంతా ఇంతే!




రోడ్లు 'సూపర్' గా ఉన్నాయనుకుని ముగ్గులు వేస్తున్నారు

## తల్లిదండ్రుల సంరక్షణ
# బిడ్డలదే



● నిర్లక్ష్యం చేస్తే ఆస్తి హక్కు రద్దు ● తేల్చి చెప్పిన సుప్రీంకోర్ట్

కన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి బిడ్డలదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బాధ్యతను విస్మరించిన కొడుకులు, కూతుళ్లకు ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. తల్లిదండ్రుల ఆస్తిని తీసుకుని, వారి బాగోగులు చూడకుండా వదిలేసిన ఓ ప్రబుద్ధిడి కేసుపై తీర్పునిస్తూ సుప్రీం కోర్ట్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

## నేడే బీసీ రాజకీయ
# శిక్షణాశిబిరం

● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో శిబిరం ● ఘట్ కేసర్‌లోని జెకే కన్వెన్షన్ వేదిక ● పంచాయతీ ఎన్నికలు బీసీల పాత్రపై అవగాహన సదస్సు ● ప్రాతినిధ్యం వహిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ● ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు ● పార్టీలకు అతీతంగా నేతల హాజరు

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమం రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఘట్కేసర్ లోని జెకె ఫంక్షన్ హాల్ లో ఎన్నికల్లో పోటీ చేసే ప్రజా ప్రతినిధులకు శిక్షణ శిభిరం నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ముఖ్యఅతిథిగా తీన్మార్ మల్లన్న పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రాజకీయాలకతీతంగా పాల్గొనే అవకాశం ఉంది.



7 లో

## ఇసుక దందాలో టీడీపీ ఎమ్మెల్యేల
# స్వైర విహారం

● పార్టీ కార్యకర్త నుంచి మంత్రుల వరకు అందరికీ వాటాలే ● తెలంగాణాకు తరలిపోతున్న ఇసుక ● బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ● పర్మిట్లు లేకుండా కృష్ణపట్నం పోర్టుకి తరలిపోతున్న గ్రానైట్ ● ప్రభుత్వ ఆదాయానికి గండి ● ఎన్నికల హామీల అమలులో జాప్యం ● ప్రజల్లో ప్రారంభమైన వ్యతిరేకత ● మంత్రుల పేషీలపై అవినీతి మరకలు ● జనసేన శాసన సభ్యుల్లో అసంతృప్తి ● సీఎం చంద్రబాబు దృష్టి సారించకుంటే కూటమి భవిష్యత్తు ప్రమాదకరం

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైంది. పేద ప్రజల అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా నెలకొన్నది. ఒకటి రెండు ప్రధాన హామీలు మినహా పేద ప్రజలకు ఉప సమనం కలిగించే హామీలేవీ నెరవేరక పోవడంతో ఆ వర్గాలు గుర్రుగా ఉన్నాయి. కమిటీల ఏర్పాటు, అధ్యయనాల కారణంగా కొన్ని హామీలు ఇంకా నెరవేరలేదు.



2 లో



# హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ మహిళా చెస్ విజేత, తెలుగుతేజం శ్రీ కోనేరు హంపి గారిని మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండలోని వారి నివాసంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ న్యూయార్క్‌లోని వాల్‌స్ట్రీట్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్-2024లో కోనేరు హంపి గారు ప్రపంచ విజేతగా నిలిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ గారు ఆమెను కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రపంచ మహిళా చెస్ విజేతగా నిలిచి తెలుగుజాతి కీర్తిప్రతిష్ఠతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తినివ్వాలని కోరుతూ శాప్ తరువున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు గారు మాట్లాడుతూ హంపి గారి విజయం ఆమె పట్టుదల, అంకితభావం, సంకల్పానికి నిదర్శనమని, ముఖ్యంగా యావత్ తెలుగుజాతికి గర్వకారణమని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాలసీలను శాప్ ఛైర్మన్ గారు ఆమెకు వివరించారు. ఏపీ క్రీడాభివృద్ధికి మీ సూచనలు, సలహాలు అందజేయాలని శాప్ ఛైర్మన్ గారు ఆకాంక్షించారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఏపీ సీఎం చంద్రబాబునాయుడు గారిని కలుస్తానని, ఏపీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆమెకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు.

# విద్యార్థుల ఉజ్వలా భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

● సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ● విద్యావంతులు అధికంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్
● విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన హెూం మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్
● పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



సబ్బవరం, జనవరి 04; మా నాన్నగారు క్రమశిక్షణతో ముందుకు నడిపించారు. మా నాన్న మాకు ఇచ్చిన ఆస్తి చదువు. ఆ చదువే రాజకీయాల్లో నాకు పెట్టుబడి అయింది అని ఆమె తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర హోం శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, పెందుర్తి శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు తో కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగళపూడి అనిత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ప్రయోజనాలపై విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనాన్ని తిన్నారు. కళాశాల నిర్వహణపై ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, సిబ్బంది తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అంటే ఎంతో కొంత చిన్న చూపు ఉంటుంది.అదే ప్రైవేట్ కళాశాల్లో లక్షలు ఖర్చు చేస్తారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలి. విద్యా రంగంలో అనేక సంస్కరణలు, ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ ని నిలవడానికి సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని వర్ణించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల 15 రోజుల్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలను సీఎం తెచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధికి కేంద్రంగా నిలపడమే లక్ష్యంతో అహర్నిశలు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్య వైపు వెళ్లే అవకాశాలను విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భోజనం తెచ్చుకోలేని విద్యార్థులలో క్రమ శిక్షణ తగ్గడం, డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. పాఠశాలల్లో మాదిరిగా జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రాప్ అవుట్స్ వందల సంఖ్యలో ఉండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాబోధన మరింత మెరుగుపరిచి నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంపద సృష్టించే సుదీర్ఘ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యార్థులు సాధికారత దిశగా పయనిస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం, ఎన్టీఆర్ పింఛన్ అమలు చేయడం శుభపరిణామన్నారు. లోటు బడ్జెట్ ను లెక్క చేయకుండా పాఠశాలలకు ఇస్తున్న కోడిగుడ్ల బకాయిలు రూ.200 కోట్లు చెల్లించామన్నారు. ప్రజాహితం కోరే ప్రభుత్వంగా ప్రజలలో ముద్ర వేసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 44 వేల పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిష్ణాతులైన ఆధ్యాపకులతో ఇక్కడ విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు గురై మీ బంగారు భవిష్యత్తును చెడ కొట్టుకోవద్దని అభ్యర్థించారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధిలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధిలోకి వస్తుందన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని ఆయన అభివర్ణించారు. ఆ సమయంలో స్నేహితులు, చుట్టు వాతావరణం మంచిగా ఉండాలని, తన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం



● నూజివీడులో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ● ఈ ఏడాది రూ. 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లతో మధ్యాహ్న భోజనం అమలు
● ప్రైవేట్‌కు ధీటుగా విద్యా బోధన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుగా ఈఏడాది 27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ. 85.84 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేయనున్నదని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. శనివారం నూజివీడు ముదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి పరుస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందివచ్చుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొంది తద్వారా తమ కుటుంబాలను బాగా చూచుకోవాన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యానభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకోసం ఈఏడాది రూ. 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు. అదే విదంగా ఏలూరు జిల్లాలో 19 జూనియర్ కళాశాలల్లో 3,734 మంది విద్యార్థులు ఉన్నారని వారిలో నూజివీడు జూనియర్ కళాశాలలో 410 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను దిర్చిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, హైస్కూల్స్ ప్లెస్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న 2 లక్షల మందికి పైగా ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. భోదనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక,గైడెన్స్ అండ్ మోనాటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఎంసెట్, నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు, ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను విద్యార్థులకు అందజేయనున్నట్లు రాష్ట్ర మంత్రి పార్థసారధి తెలిపారు. అదే విధంగా మనబడి-మన భవిష్యత్ పదకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాధించగా ఇందుకోసం ఇప్పటివరకు రూ. 169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణలోత ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానున్నదన్నారు. విద్యాతోపాటు అనేక అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న సంక్రాంతి నాటికి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు రోడ్ల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితులకు న్యాయంచేస్తామని చెప్పి నేడు ఆ మాటను గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారన్నారు. ఈ మేరకు సంక్రాంతి కానుకగా 10 వేల మంది పోలవరం నిర్వాసితులకు పరిహారంగా ఒకేరోజు రూ. 815 కోట్లు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

# విద్యాశాఖ తీసుకుంటానంటే అంతా ఆశ్చర్యపోయారు

● అంత రిస్క్ ఎందుకన్నారు ● ఈ శాఖలోని సమస్యలు పరిష్కరించడానికి ఐదు సంవత్సరాలు చాలవన్నారు ● అయినా ఈ పరీక్షలో గెలవాలనుకున్నాను ● కష్టపడుతున్నాను. విజయం సాధిస్తాను
● మంగళగిరిలో మొదట ఓడిపోయాను ● కష్టపడ్డాను, గెలిచాను



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏ శాఖ తీసుకోవాలని అనుకుంటున్నావు.. ఏ శాఖపైన ఇంట్రస్టు ఉంది. అని సీఎం చంద్రబాబు నన్ను అడిగారు. అందుకు విద్యా శాఖను తీసుకోవలనుకుంటున్నాను. నన్ను విద్యా శాఖ మంత్రిని చేయాలని సీఎంను కోరాను. అప్పుడు సీఎం చంద్రబాబు ఆశ్చర్య పోయారు. విద్యా శాఖ చాలా కష్టమైంది. ఎందుకు అంత కష్టమైన విద్యా శాఖ నీకు, చాలా రిస్కో కూడుకున్నది. అని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యా శాఖ పరిధిలో చాలా సంఘాలు ఉంటాయి. లక్షల సంఖ్యలో విద్యార్థులు ఉంటారు. సమస్యలు చాలా ఉంటాయి. ఇంత సంక్లిష్టమైన విద్యా శాఖలో మార్పులు తీసుకొని రావాలంటే ఐదు సంవత్సరాలు సరిపోవు. కనీసం పదేళ్లు పడుతుంది. అని సీఎం చంద్రబాబు అన్నారు. అంటూ తాను విద్యా శాఖను ఎంచుకున్నప్పుడు జరిగిన చర్చ గురించి మంత్రి నారా లోకేష్ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా తన మిత్రులు, శ్రేయోభిలాషులు కూడా విద్యా శాఖ వద్దన్నారని చెప్పారు. ఐటీ శాఖ అయితే ఈజీగా ఉంటుంది. సూటు బూట్లు వేసుకున్న వాళ్లతో మాట్లాడొచ్చు. ఇంత కష్టం ఎందుకని వారు వారించారని చెప్పారు. అయితే ఆ సమయంలో వారికి ఇలా చెప్పాను. బయట అందరూ అనుకుంటారు.. లోకేష్ అనే వ్యక్తి అన్న గారి మనవడు, బాబు గారి కొడుకు.. ఈజీ లైఫ్ అని. కానీ నేను ఒక్కటే చెప్పా. టీడీపీ ఎప్పుడూ గెలవని నియోజక వర్గం నుంచి గెలిచా మంగళగిరి నియోజక వర్గం 1985లో టీడీపీ గెలిచింది. తర్వాత ఇంత వరకు గెలవ లేదు. అలాంటి మంగళగిరిలో పోటీ చేశాను. 2019లో ఓడి పోయాను. కానీ పట్టుదలతో ఐదేళ్లు కష్టపడి 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే థర్డ్ హైయ్యస్ట్ మెజారిటీ సాధించా. ఇది ఎందుకు చెబుతున్నానంటే అని చెబుతూ.. జీవితం అనేది పరీక్ష లాంటిది. దేవుడు ఒక్కొక్కరికి ఒక్కో పరీక్ష పెడుతాడు. ఆ పరీక్షని జయించే శక్తి కూడా మనకు దేవుడిస్తాడు. ఈ మధ్యన చూస్తుంటే ఒక పరీక్షలో ఫెయిల్ అయితే ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది మంచిది కాదు. పరీక్ష ఫెయిలనంత మాత్రం చినిపోవాలనుకోవడం మంచిది కాదు. సప్లమెంటరీలు రాసుకోవచ్చు. పరీక్షలు పాస్ కావచ్చు. జీవితాన్ని ఒక పరీక్షగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షల్లో ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించిన రోజు తాను మంచి పని చేశానని అనుకుంటాను. నా కష్టం ఫలించిందనుకుంటాను. అప్పుడే సంతృప్తి చెందుతాను. అప్పుడే కాలర్ ఎగరేసుకొని తిరుగుతాను అని తాను విద్యా శాఖను తీసుకున్న వెనుక రహస్యాన్ని చెప్పుకొచ్చారు మంత్రి నారా లోకేష్. శనివారం విజయవాడ పాయకావురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ విషయాలన్నీ చెప్పుకొచ్చారు.



# ఇసుక దందాలో టీడీపీ ఎమ్మెల్యేల స్వైర విహారం

● పార్టీ కార్యకర్త నుంచి మంత్రుల వరకు అందరికీ వాటాలే ● తెలంగాణాకు తరిలిపోతున్న ఇసుక ● బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ● పర్మిట్లు లేకుండా కృష్ణపట్నం పోర్టుకి తరలిపోతున్న గ్రానైట్ ● ప్రభుత్వ ఆధాయానికి గండి
● ఎన్నికల హామీల అమలులో జాప్యం ● ప్రజల్లో ప్రారంభమైన వ్యతిరేకత ● మంత్రుల పేషీలపై అవినీతి మరకలు
● జనసేన శాసన సభ్యుల్లో అసంతృప్తి ● సీఎం చంద్రబాబు దృష్టి సారించకుంటే కూటమి భవిష్యత్తు ప్రమాదకరం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైంది. పేద ప్రజల అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా నెలకొన్నది. ఒకటి రెండు ప్రధాన హామీలు మినహా పేద ప్రజలకు ఉప సమనం కలిగించే హామీలేవీ నెరవేరక పోవడంతో ఆ వర్గాలు గుర్రుగా ఉన్నాయి. కమిటీల ఏర్పాటు, అధ్యయనాల కారణంగా కొన్ని హామీలు ఇంకా నెరవేరలేదు. ఉచిత బస్ ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతుకు సాయపడే పథకాలు ప్రారంభం కాలేదు. ఇక ఉచిత ఇసుక, మద్యం అమ్మకాలల్లో టీడీపీ శాసన సభ్యుల హవా కొనసాగుతోంది. దీనితో ప్రజలకు అనుకున్నరీతిలో తక్కువ రేటుకు ఇసుక లభ్యం కావడం లేదు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఈ రెండు వ్యాపారాలపై అక్కడి అధికార పార్టీ శాసన సభ్యుల ప్రమేయం ఉండటంతో ప్రశ్నించడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. విద్య వ్యాపారంగా మారింది. ప్రధానంగా మెడికల్ సీట్ల ఫీజులను ప్రభుత్వం పెంచుతోంది. దీనిపై విద్యార్థులు, వారి తల్లితండ్రుల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుంది. పీజీ సీట్ల ఫీజుల పెంపునకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అప్పుడే ప్రతిఘటన ప్రారంభమైంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వ్యతిరేకంగా విద్యార్థులు, తల్లి తండ్రులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలనకు వెళ్లిన సమయంలో ప్రభుత్వ విధానాల పట్ల వైద్య విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వైద్య శాలల్లో కన్వీనర్ సీటుకు ఫీజును రూ.6 లక్షల వరకు ప్రభుత్వం పెంచనుందని తెలియడంతో తమ నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను ప్రారంభిస్తే, వాటిల్లో కనీస వసతులు లేవని, అధ్యాపకులు లేరని ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దీని కారణంగా మెడికల్ కళాశాల సీట్ల ధరలు గతం కంటే పెరిగే అవకాశాలు కనపడుతున్నాయి.

**జీతాల చెల్లింపులోనూ నెరవేరని హామీ**

ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లిస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటి రెండు నెలల్లోనే సకాలంలో చెల్లింపులు జరిగాయి. ఆ తర్వాత నుంచి ఒకటో తేదీన ఉద్యోగులంద రికీ జీతాలు, పెన్షనర్లు అందరికీ పెన్షన్లు జమ చేయడం లేదు. నూతన సంవత్సరంలోను మూడో తేదీ వరకు రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు జీతాలు అందలేదు. ఉపాధ్యాయులతోపాటు పలు శాఖల్లోని ఉద్యోగులకు ఈ నెల ఒకటో తేదీన వేతనాలు అందలేదు. రెండో తేదీ కొంత మంది ఉద్యోగులకు వేతనాలను ప్రభుత్వం జమ చేసింది. జీతాల కోసం ప్రతి నెలా ఎదురుచూపులు తప్పడం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**పార్టీ పరంగా శత్రువులు-వ్యాపార పరంగా మిత్రులు**

గ్రానైట్ ద్వారా ప్రభుత్వానికి ఇబ్బడి ముబ్బడిగా ఆదాయం లభిస్తుంది. అయితే ప్రకాశం జిల్లా నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా కృష్ణపట్నం పోర్టుకి గ్రానైట్ తరలిపోతుందనే ఆరోపణలు బాహాటంగా వినపడుతున్నాయి. ఆ జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరు శాసన సభ్యుల ఆధ్వర్యంలో ఈ దందా కొన సాగుతోంది. రోజూ పెద్ద సంఖ్యలో లారీల్లో కృష్ణపట్నం పోర్టుకి తరలివెళుతున్న ఈ గ్రానైట్ చైనాకు రవాణా అవుతుందని వ్యాపారులు చెబుతున్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కొందరు అధికార పార్టీ శాసన సభ్యుల బొక్కసానికి తరలివెళుతుందనే ఆరోపణలు వినపడుతున్నాయి.అక్రమ రవాణాపై ఎటువంటి విమర్శలు చేయకుండా ఉన్నందుకు వైసీపీ నేతలకు నెలకు రూ.5 లక్షలు వరకు కూటమి శాసన సభ్యులు చెల్లిస్తున్నారని చెబుతున్నారు. ఇసుక రవాణాలో ఎటువంటి నియంత్రణ ఉండటం లేదు. నదీ పరివాహక ప్రాంతాల్లోని శాసన సభ్యులకు ఇసుకు రీచ్ లు వర ప్రసాదంగా మారాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 12 టైర్ లారీలో 35 టన్నుల వరకు ఇసుక లోడ్ చేయాలి. అయితే దాదావు అన్ని 12 టైర్ లారీల్లో 60 టన్నుల వరకు ఇసుక రవాణా జరుగుతోంది. ఎన్టీఆర్ జిల్లా నుంచి తిరువూరు, జగ్గయ్యపేటల నుంచి తెలంగాణాకు ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. రోజుకు వందల సంఖ్యలో తరలిపోతున్న ఈ ఇసుక దందా వెనుక అధికార పార్టీ పెద్దల హస్తమే ఉంటుందనేది బహిరంగా రహస్యం. ఇక ఇసుక రీచ్ ల్లో లోడింగ్ చేసే ప్రొక్లన్లు, రవాణా చేసే లారీలు, టిప్పర్లు అన్నీ టీడీపీ నేతలకు చెందినవే ఉంటు న్నాయి. ప్రొక్లయిన్లపై ఆధారపడిన వ్యాపారులకు ఎటువంటి అవకాశాలు ఇవ్వకపో వడంతో వారంతా ఇతర రాష్ట్రాల్లోని పనులకు తరలి వెళుతున్నారు. టెండర్ల ద్వారా ఇసుక రీచ్ లను పొందిన కొందరు వ్యాపారులు అక్కడి శాసన సభ్యులకు వాటాలు ఇవ్వక తప్పడం లేదు. పెట్టుబడి లేకుండా శాసన సభ్యులకు వాటాలు ఇవ్వాల్సి వస్తుందని వ్యపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదీపరిహాక ప్రాంతాల్లోని భూముల్లో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, వాటికీ అధికార పార్టీ నేతల అండదండలు కావాల్సి ఉంటుంది. వారి సూచనతోనే మైనింగ్ అధికారులు ఇసుక తవ్వకాలకు అనుమతి ఇస్తున్నారు. మద్యం దుకాణాల్లోనూ శాసన సభ్యుల హవానే కొనసాగుతోంది. కొందరి బినామీ పేరు మీద దుకాణాలను ఈ శాసన సభ్యులు పొంది, రేయింబవళ్లు ఈ వ్యాపారం కొనసాగిస్తున్నారు. దుకాణాలకు అనుబంధంగా మద్యం సేవించడానికి అనువైన ఏర్పాట్లు చేశారు. ఇక బెల్డు షాపుల ద్వారా మద్యం మారుమూల ప్రాంతాలకు సరఫరా అయ్యేలా చేస్తున్నారు. దీనితో మద్యం అన్ని వేళల్లోనే అందుబాటులో ఉంటోంది. మునుపెన్నాడు లేని రీతిలో నగరాల్లోని అపార్టుమెంట్లలో పేకాట ఇబ్బడి ముబ్బడిగా కొనసాగుతోంది. శాసన సభ్యుల సిఫారసు మేరకు సిఐలకు ప్రభుత్వం పోస్టింగ్ లు ఇవ్వడంతో వారు వీటిని చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

**పార్టీపై తగ్గిన పట్టు**

శాసన సభ్యుల పనితీరున ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నప్పటికీ, వారిపై పూర్తిగా నియంత్రణ కొరవడినట్టుగా తెలుస్తోంది. తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు నియోజకవర్గంలో అనేక దందాలకు పాల్పడటంతో పార్టీ కేడర్ అంతా అతనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. పార్టీ కార్యాలయానికి పిలిపించి హెచ్చరించినా ఆ శాసన సభ్యుని పనితీరులో మార్పు రాలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# దేశం, రాష్ట్రం గర్వించే విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరచాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు అవుతోందన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు..ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సీఎస్ తెలిపారు.

# గవర్నర్‌కు అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను నలంద విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ రాజు కలిసి అభినందనలు తెలిపారు. భాగ్యనగర్ భాగ్యనగర్ భారతీయ సమకృతి సమ్మేళనం 2024-25 కార్యక్రమం సందర్భంగా శ్రీనివాస్ రాజు గవర్నర్ జీష్ణు దేవ్ వర్మను సన్మానించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని వీటిని కాపాడడానికి విద్యాసంస్థలు కృషి చేయాలని గవర్నర్ సూచించారు.

# యువతను వ్యవసాయం వైపు ప్రోత్సహించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తేనే భవిష్యత్తులో మరింత మంది యువత వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరియు రైతు నేస్తం ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా అభ్యుదయ రైతుల పురస్కారాలు2025 పేరుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 250 మంది అభ్యుదయ రైతు దంపతులకు సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరావు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వలన వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిందని, పంటలో ఎక్కడైతే చీడపురుగులు ఉన్నాయో అక్కడే డ్రోన్ టెక్నాలజీ సహాయంతో మందులు పిచికారి చేయవచ్చన్నారు. డ్రోన్స్ అంటే ఒకప్పుడు పెళ్లిళ్ల వంటి కార్యక్రమాల్లో ఉపయోగించే వారనీ, కానీ ప్రస్తుతం వ్యవసాయంలో వీటి వినియోగం విరివిగా ఉందన్నారు. పంటకు పట్టిన తెగులును రైతు గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ డ్రోన్ టెక్నాలజీతో పంట తెగులును ముందుగానే గుర్తించి.. ఎక్కడ తెగులు వ్యాపించిందో అక్కడ మాత్రమే మందులను పిచికారి చేయొచ్చని వివరించారు. కాబట్టి రైతులు డ్రోన్ టెక్నాలజీని అందివచ్చుకోవాలని కోరారు. రైతులందరూ పంటలు పండటానికి అనువుగా భూసార పరీక్షలు చేయించిన తరువాతే పంటలు వేయాలని కోరారు. ఏపీలో శాటిలైట్, క్లౌడ్ టెక్నాలజీ వినియోగించి.. భూసార పరీక్షలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను రైతులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పంటలు వరదలు, తుఫాన్లను కూడా తట్టుకోగలవన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరువున రైతులకు డ్రిప్పులు, స్ప్రింక్లర్‌లపై రాయితీ ఇస్తామన్నారు. ప్రస్తుత రోజుల్లో పొలంలో విత్తనం విత్తే దగ్గర నుంచి పంటను మార్కెట్‌లో అమ్మే వరకు కూడా రైతులకు యాంత్రీకరణ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతులకు ఏ యంత్రం కావాలో, ఏ కంపెనీ కావాలో.. ఇలా రైతుకు కోరుకున్నదే అందిస్తుందని వెల్లడించారు. అనంతరం విజ్ఞాన్ యూనివర్సిటీపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసలు కురిపించారు. రైతులు, ప్రభుత్వం, విద్యార్థులు.. ఇలా అందరినీ కలుపుకొని రైతులకు సన్మానం వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న విజ్ఞాన్ యూనివర్సిటీకి ప్రభుత్వం తరవున అభినందనలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో జరగాలి. విజ్ఞాన్ వర్సిటీలో వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల కోర్సులతో పాటు ఫ్యాకల్టీ అందుబాటులో ఉన్నారు. విజ్ఞాన్ నుంచి మంచి మంచి ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు బయటికి వెళ్లాలి. అందరికి మంచి జరగాలి. నూతన సాంకేతికతను అందివచ్చుకుని, మరెందరో రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్న అభ్యుదయ రైతులను ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించాలి. వారిని ప్రోత్సహిస్తే మరికొందరు రైతులు ముందుకు వస్తారు అని పేర్కొన్నారు.



# మహిళల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్న సీఎం

● రూ.35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపన ● మహిళ సాధికారిత కోసం రూ. 80 కోట్ల నిధులు మంజూరు ● షాద్ నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్ధికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని మంత్రి సీతక్క దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు

# రైతు భరోసాకు ఆమోద ముద్ర


● కౌలు రైతులకు 12వేలు ● ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సహాయం ● రైతు భరోసా ఎకరాకు 12 వేలు ● జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ ● రాళ్లు, రప్పలకు, రోడ్లకు, వెంచర్ భూములకు రైతు భరోసా ఇవ్వం ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) పేరుతో 12000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్య క్షతన సచివాలయంలో శని వారం నిర్వహించిన కేబినెట్ సమావేశం ముగిసింది. దాదావు మూడు గంటలుపైగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రైతు భరోసా, రేషన్ కార్డుల జారి, తోపాటు భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి 12,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. అంతేగాక రాళ్లు రప్పలు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని తేల్చి చెప్పారు. ఈ పథకాలను రాజ్యాంగం రూపొందించి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 26వ తేదీన ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇదిలా ఉండగా అందులో భాగంగా కేబినెట్ పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ అజెండాలో 22 అంశాలు ఉన్నాయి.అంతేకాకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. సింగూరు ప్రాజెక్టుకు మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి, దివంగత మంత్రి రాజనర్సింహ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు,రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం ఎప్పటి నుంచి ఇవ్వాలి, అనే అంశాలపై చర్చించారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్యాకేజీ 2 వ్యయం 1784 కోట్లకు పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. పాలమూరు– రంగారెడ్డి లో భాగంగా ఎదులడిండికి 1800 కోట్ల అంచనా వ్యయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మరోవైపు.. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్లో 588 కారుణ్య నియామకాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండా



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు యాదగిరిగుట్టలో జరగనున్న శ్రీశ్రీ సుదర్శన దివ్యవిమానస్వర్ణ గోపుర మహాకుంభాభిషేక కార్యక్రమం.

# సేవా సంస్థలకు సంపూర్ణ సహకారం

● విద్య, వైద్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం విశేష కృషి ● మహావీర్ అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న సామాజిక సంస్థలకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన శంషాబాద్ రోడ్ లోని సిటాడెల్ కన్వెన్షన్ లో 30వ ఇంటర్నేషనల్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహావీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయం అన్నారు. చిన్నారులు, మహిళల సాధికారికత కోసం, వైద్య సహకారం అవసరమైన వారికి మహావీర్ సంస్థ ఉచితంగా సేవలు అందించడానికి అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కూడా విద్యార్థులు, మహిళలు, వైద్య రంగాల్లో విశిష్ట కృషి చేస్తుందని తెలిపారు.

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అందులో భాగంగా మొదటి సంవత్సరం 19 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు అందించినట్లు తెలిపారు. ఇలా ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాము అన్నారు. పది లక్షల వరకు నిరుపేదలు రూపాయి కూడా చెల్లించకుండా ఉచితంగా వైద్య సహాయం అందిస్తున్నట్టు వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం మూలంగా నివాసానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆ పరిస్థితులు హైదరాబాదులో తలెత్తకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాదును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాదును కాలుష్య రహిత నగరంగా తీర్చి దిద్దుతున్నామని, ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలిపారు. హైదరాబాదు నగర అభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్లో కేటాయించాము అన్నారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని వివరించారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని అన్నారు.

## సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది

● భాషను వాడటం ద్వారానే పరిరక్షించగలం
● డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలి ● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్లో కొనసాగుతున్న తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలి. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలి అని కిషన్ రెడ్డి అన్నారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

● జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
● రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి ● ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
● రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్సిసి రిటైనింగ్వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.

మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంపప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషలో ఉత్తర్వులపై హర్షణీయం

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్ట్ ఎన్వీ రమణ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాషలో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం ప్రజలందరికీ అర్థమయ్యేలా, అవగాహన కలిగేలా ఉంటుంది. ఇది పరిపాలనా ప్రక్రియలో పారదర్శకత పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రజల భాషలో పరిపాలన జరగడం అనేది ప్రజాస్వామ్యంలో మరింత బలమైన చిహ్నం అని అన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న ముందడుగు అభినందనీయమైనది. భవిష్యత్తులో తెలుగులో కూడా అన్ని డిగ్రీలు, సాంకేతిక , వృత్తి విద్య కోర్స్ లు అందుబాటులోకి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ మాతృభాషలో విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ మరింత పెరుగుతాయి. సమాజ అభివృద్ధి దిశగా ఇది ఒక గొప్ప మార్గదర్శకం అవుతుంది. తెలుగు భాషాభిమానులు, విద్యార్థులు మరియు విద్యావేత్తలకు ఏపీ ప్రభుత్వ తాజా నిర్ణయం స్ఫూర్తి గా నిలుస్తుందని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధులకు నోటీసులు జారీ

తెలంగాణ బ్యూరో(ప్రతినిది: ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు , మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

# భద్రత మాసోత్సవాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాలి

● స్కూల్లల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలి
● రోడ్డు భద్రత పై విద్యార్థులతో ర్యాలీలు , ముగ్గుల పోటీలు నిర్వహించాలి ● ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సైన్ బర్డులు పెట్టాలి
● జిల్లా ,మండల కేంద్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టాలి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా తెలంగాణ లో గ్రామగ్రామాన రహదారి భద్రత పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. నిన్నటి నుండి ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 31 వరకు జరగనుండడంతో జిల్లాల్లో చేసే కార్యక్రమాలు వివిధ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులు ,ఆర్టీసీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని దానిని పూర్తిగా తగ్గించడానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ నడపడం లాంటి కారణాలవల్ల 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రోడ్డు నిబంధన ఉల్లంఘించిన వారిపై లైసెన్సులు రద్దు చేస్తున్నాం. అలాగే చేస్తే జైలు శిక్ష విధించబడుతుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 7 వ తేది రోడ్డు భద్రత పై జాతీయ మాసోత్సవాల్లో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సమావేశంలో చర్చిస్తామన్నారు. రహదారి భద్రతా పై జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల పై దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో అవగాహన సదస్సులు , సెమినార్లు , వర్క్ షాప్ లు నిర్వహించాలి ,పాఠశాల లు ,కాలేజీలు ,గురుకుల విద్యా సంస్థలు ,వృ ఎత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనల పై ప్రచార రథాలు,పోస్టర్ క్యాంపెయిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ,ముఖ్య రహదారుల్లో రహదారి నిబంధనల పర్యవేక్షణ చేయాలి. అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం , మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు, హెల్మెట్ , సీట్ బెల్ట్ ల వినియోగం కఠిన నియమాలు అమలు చేయడం చేయాలన్నారు. రవాణా శాఖ,ఆర్ అండ్ బి శాఖ , పోలీస్ శాఖ, పాఠశాల విద్యా శాఖ,నేషనల్ హైవేస్ అథారిటీ, ఇతర సంబంధిత శాఖలతోజిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. జిల్లాలో మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యక్తులను రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగస్వామ్యం చేయాలి, స్థానిక ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన , రహదారి భద్రతా పై క్విజ్ పోటీలు నిర్వహించాలి పాఠశాల విద్యార్థుల చేత జిల్లా ,మండల కేంద్రాల్లో భారీ ర్యాలీ , హెల్మెట్ ధరించిన వాహనదారుల తో బైక్ ర్యాలీలు తీయాలి. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ట్రాఫిక్ చిల్డ్రన్ అవగాహన పార్క్ ఏర్పాటు చేసేలా చూడాలి ఇందుకు సంబంధిత జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలి. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు ట్రాఫిక్ కూడళ్ళ వద్ద అవగాహన బోర్డు లు , ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలి డ్రైవర్లకు హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి. టోల్ గేట్ల వద్ద వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించాలి. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,జిల్లా కలెక్టర్లు ,సీపీ లు , ఎస్పీ లు,రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, డీఈవో లు ,పంచాయతీ రాజ్ అధికారులు ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు , మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నేతలు జైలుకే

కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ను టార్గెట్ చేస్తూ ఆయన ఈ కామెంట్స్ చేశారు. మాజీమంత్రులే లక్ష్యంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతలు జైలుకు వెళ్లాల్సిందేనంటూ ఒక్కసారిగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. రైతు భరోసా పథకాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ పథకాన్ని ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. కానీ.. కేటీఆర్ మాత్రం దిగజారి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సౌమ్యంగా ఉంటున్నారని, ఆ స్థానంలో కనుక తాను ఉండి ఉంటే క్షమించేవాడిని కాదంటూ ఘాటుగా స్పందించారు. తానైతే ఎప్పుడో జైల్లో వేసే వాడిని అని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు దూరంగా ఉంటుందని, గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పక్షపాత చర్యలకు పాల్పడిందని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలను పూర్తిగా కను మరుగు చేసే కుట్రలకు తెరతీశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకుని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిందని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ ప్రభుత్వం
మూసాపేట్ డివిజన్ - 23
టెండరు ప్రకటన
నిట్ నెం. 26/GHMC/MPT/EE/2024-25, తేది: 04-01-2025
పని పేరు: SWD పని. అంచనా వ్యయం: రూ. 40.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం: 06-01-2025 ఉ॥ 10.30 గం॥ల నుండి 16-01-2025 ఉ॥ 10.40 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్ - 23, సెల్ నెం. 9849906745. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ డివిజన్ - 23
DIPR.RO.No.8648-DP/CL/Advt/1/2024-25, Dt : 04-01-2025

# ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ

'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖాళీగా ఉన్న ప్రభుత్వోద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు అని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు అని ప్రశంసించారు. ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి అని సూచించారు. 4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

పర్యావరణానికి ఇంద్రధనుస్సు రంగుల అందాలను అద్దుతూ, ఆకాశ మార్గాన కలియ తిరుగుతూ, జీవ జాతిలో ప్రత్యేకతను సంతరించుకున్న పక్షులు విశ్వ జీవరాసులతో సహజీవనం చేస్తూ, మానవాళి జీవితాలతో అనుబంధాన్ని పెంచుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 రకాల పక్షి జాతులు అడవుల్లో, మానవ ఆవాసాల్లో సంచరిస్తున్నాయి. దురదృష్టకరంగా పక్షి జాతిలో కొన్ని రకాలైన పక్షులు అంతరించే అంచున ఉన్నట్లు, కొన్ని రకాలైన పక్షులు అంతరించిపోయాయనే వార్త మానవాళికి హెచ్చరికగా నిలుస్తున్నది. మిలియన్ల పక్షులను వేటగాళ్లు, స్మగ్లర్లు, గిరిజన జాతులు తమ స్వలాభం కోసం పట్టుకొని ఆహారం లేదా అవయవాల నిమిత్తం చంపి వేయడం గమనిస్తున్నాం. పక్షుల వల్ల జీవ వైవిధ్య పరిరక్షణ, ఫలదీకరణానికి అవసరమైన పుప్పొడి వితరణ, విత్తనాలను విస్తరించడం, పంటలకు హాని చేసే క్రిమి కీటకాలను అదుపు చేయడం, వ్యాధుల కట్టడి, సాదు పక్షులతో సంబరాలు, పక్షి ఈకలతో వస్తువుల తయారీ, ఆహార పదార్థాలు, వార్తాహరులు, పర్యావరణ సమతుల్యత లాంటి ప్రధానమైన ప్రయోజనాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడానికి ప్రతి ఏట 05 జనవరి రోజున "జాతీయ పక్షుల దినం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించడం 2002 నుంచి ఆనవాయితీగా మారింది. పక్షుల ఆవాసాల విధ్వంసం, అక్రమ వ్యాపారం కోసం వేట, వాతావరణ ప్రతికూల మార్పులను అవగాహన పరచడానికి ఈ వేదిక ఎంతగానో

## పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో పక్షులు !

ప్రయోజకారిగా నిలుస్తున్నది. పక్షుల సంరక్షణకు జీవ వైవిధ్యానికి విడదీయరాని సంబంధం ఉన్నది. జాతీయ పక్షుల దినం రోజున పక్షుల పార్కుల సందర్శన, పక్షులకు ఆహార వేయడం, పక్షుల కిలకిలారావాలను వినడం, పక్షుల సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించే ఆర్ట్స్ పోటీలు నిర్వహించడం, పక్షులకు సంబంధించిన పుస్తకాలు చదవడం, అరుదైన పక్షి జాతులను గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది. భారతీయ సంస్కృతిలో పలు రకాలైన పక్షి జాతులను ప్రత్యేక స్థానం కల్పించబడింది. భారత జాతీయ పక్షిగా అందమైన నెమలికి ప్రత్యేకత కల్పించబడింది. భారత దేశవ్యాప్తంగా పక్షుల సంరక్షణ చర్యల్లో భాగంగా 72 పక్షుల అభయారణ్యాలు 1,120 రకాల పక్షిజాతులకు ఆవాసాలుగా విలువైన పాత్రను పోషిస్తున్నాయి. పక్షుల సంరక్షణ రంగంలో తన జీవితాన్ని అర్పించి కృషి చేస్తున్న పక్షి ప్రేమికులు అనేకులు ఉన్నారు. వీరిలో అగ్రగణ్యుడిగా డా సలీం అలీ నిలిచి 'బర్డ్మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారు. భారతీయ సంస్కృతిలో గరుడ, గండబేరుండ, పావురాలు, నెమలి, జటాయువు, హంస, రామచిలుక లాంటి పలు రకాలైన పక్షులు పురాణ ఇతిహాసాల్లో పూజ్యనీయ స్థానాన్ని ఆక్రమించడం హర్షదాయకం. పెంగ్విన్ పక్షులు ఎగురలేనప్పటికీ, అవి నీటిలో అద్భుతంగా ఈదగలవు. గుడ్లగూబలు తమ తలను 270 డిగ్రీలు తిప్పి వెనుక ఉన్న దృశ్యాలను చూడగలవు. పక్షి జాతిలో అత్యంత పెద్దదైన ఉష్ట్రపక్షి ఎగరలేదు, కాని గంటకు 60 మైళ్ల వేగంతో పరుగెత్తగలవు. హమ్మింగ్ బర్డ్ మాత్రమే వెనుక వైపుకు ఎగురగలుగుతూ, సెకనుకు 80 సార్లు రెక్కలు కొట్టగలవు. ఫ్లెమింగో పక్షులు తమ ఆహారం నుంచి పింక్ రంగును పొందగలుగుతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 10,000 పక్షి జాతుల్లో 900 రకాల వరకు అంతరించే ప్రమాదం లో నిలిచాయని, కనీసం నాలుగు రకాల పక్షి జాతులు ఇప్పటికే అంతరించి పోయాయని తెలుస్తున్నది. మానవ సమాజానికి దగ్గరగా నివసిస్తున్న పక్షి జాతులతో పాటు అడవుల్లో నివసించే అరుదైన పక్షులను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సహకరిం చాలని ప్రతి ఒక్కరు తెలుసుకుందాం, అందమైన పక్షులను అపురూపంగా చూసుకుందాం.

## వ్యాపార కేంద్రంగా మారుతున్న తిరుమల

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి దేవస్థానం ని వ్యాపార కేంద్రంగా మార్చేశారు.శ్రీవారిపై భక్తులకు గల అచంచల భక్తిని,విశ్వాసాన్ని అలుసుగా తీసుకున్న పాలకులు తమదైన శైలిలో దోపిడీకి పాల్పడ్డారు.భక్తులు సమర్పించే హుండీ కానుకలు,విరాళాలు, దర్శన,సేవ టికెట్ లు ఇతర మార్గాలు ద్వారా లభించే కోట్లాది సంపదను మళ్లించేస్తున్నారు అనడానికి గత కొద్దీ సంవత్సరాలుగా తిరుమల కేంద్రంగా జరుగుతున్న పరిణామాలు బట్టి అర్థం చేసుకోవచ్చు. హిందూ మతం పరిరక్షణకు,శ్రీవారి ఆలయాలను ప్రతి ప్రాంతంలోనూ నెలకొల్పేలా వేలాది గుడులను కట్టించేందుకు నిధులు సమీకరణ చేసేందుకు శ్రీవాణి ట్రస్ట్ (శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్ట్ ) ని ప్రారంభించారు.ఈ ట్రస్ట్ ద్వారా సేకరించిన నిధులతో లెక్కకు మించి ఆలయాలకు శంకుస్థాపనలు చేస్తూ నిబంధనలను అంచనా వ్యయాన్ని తుంగలో తొక్కి అధికమొత్తంలో కేటాయింపులు చేస్తూ నిధులు వృధా చేసారు.ఇదే విషయాన్ని ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏర్పటు చేసిన ప్రత్యేక దర్యాపు బృందం తన విజిలెన్సు రిపోర్ట్ లో వెల్లడించింది.తిరుమలలో తిష్ట వేసిన కొంత మంది నాయకులు పలుకుబడితో కొండపైన అడ్డగోలు వ్యాపార సముదాయాలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చేసారు.గడిచిన కొన్ని సంవత్సరాలుగా తిరుమల కొండపై అనధికారిక వస్తు విక్రయదారులు ఇష్టానురీతిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.ఆలయ మాడవీధుల్లో,ప్రత్యేక ప్రవేశ దర్శనం , ఉచిత దర్శనాల క్యూలైన్ల ఆసాంతం చిరు వ్యాపారులే దర్శనమిస్తుంటారు..వీటిపైన భక్తులు పిర్యాదులు చేసినప్పటికీ చర్యలు మాత్రం శూన్యం.కొండపైన వుండే వస్తు విక్రయదారులుకు గుర్తింపు కార్డులు విధిగా ఇవ్వాల్సివున్నా అటువైపుగా విజిలెన్సు చర్యలు నామమాత్రంగా ఉండటంతో కొండపైన భక్తులు కన్నా విక్రయదారులే అధికంగా కనిపిస్తున్నారు.మరోవైపు సామాన్య భక్తులు క్షణకాలం శ్రీవారి దర్శనానికి రోజులు తరబడి క్యూలైన్ లో నిరీక్షిస్తుంటే సంపన్నులు, రాజకీయ నాయకుల పలుకుబడితో దర్జాగా విఐపి దర్శనాలు ,సేవలు పొందుతున్నారు.తిరుమలలో,తిరుపతి లో వసతి గదులను ఆధునీకరించే నెపంతో అందుబాటులో వున్న గదులను తగ్గిస్తూ భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగించారు.వీటిని అదునుగా చేసుకున్న దళారులు భక్తులను మోసం చేస్తూ అధిక మొత్తానికి గదులను ,దర్శన టికెట్ లను అమ్ముకున్నారు.ఇదే విషయాన్ని ఇటీవల కాలంలో పట్టుబడుతున్న దళారులు ,విజిలెన్స్ దాడులు స్పష్టం చేస్తు న్నాయి.స్వామివారి ఆదాయాన్ని హరించేలా అడ్డగోలు పనులకు కోట్లాది రూపాయలు ముట్ట చెబుతూ పాలకమండలి నిర్ణయాలు చేసింది వీటికి ఉదాహరణే తిరుపతి లోని గోవిందరాజుల స్వామి,కోదండ రామ స్వామి వారి సత్రాలను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తవి నిర్మిచేందుకు శంకుస్థాపనలు చేయడం.పాత సత్రాలను కాదని కొత్తవాటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపే ముందు ఎలాంటి నిబంధనలు పాటించలేదనేది బహిరంగ విమర్శ.తిరుమల శ్రీవారి ఆలయంలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా పాలన వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది.ఎటువంటి ముందస్తు టికెట్ లేకుండా స్వామివారిని దర్శించాకోవడమనేది ఒకప్పటి మాట.ఇప్పుడు మూడు నెలలు ముందుగా దర్శన టిక్కెట్లు ఆన్లైన్ లో నమోదు చేసుకుంటే తప్ప స్వామి వారిని చూసే భాగ్యం కలగడంలేదు.రెండు తెలుగు రాష్ట్రాల్లో వున్న టీటీడీ ఈ -దర్శన్ కేంద్రాలు ద్వారా ప్రజలు ఆఫ్ లైన్ విధానంలో టికెట్ లు పొంది శ్రీవారిని సులభంగా దర్శించుకునే వారు.దివ్యాంగులు,వృద్దులు సైతం స్వామి దర్శనానికి తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.శ్రీవారి దర్శనాన్ని సామాన్యులకు అందుబాటులో తేవడంలో టీటీడీ ఘోరంగా విఫలమవుతూ వస్తోంది.అన్నప్రసాదాలు ,లడ్డు నాణ్యతలో చోటుచేసుకున్న పరిణామాలు చేత టీటీడీ ప్రతిష్ట మరింత దిగజారింది.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు,ధర్మకర్తల మండలి పూర్తి స్థాయిలో తిరుమల క్షేత్రం పై ద్రుష్టి సారించి ప్రక్షాళన చేపట్టాలి .శ్రీవారి సంపదను , ఆస్తులను సంరక్షించేలా ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకురావాలి .సామాన్య భక్తులు శ్రీవారిని వీలైనంత వేగంగా సౌకర్యవంతంగా దర్శించుకునేలా ప్రణాళికలు అమలు చేయాలి.

అప్పన్న గొనప,9440733620

# ఆలయాల విముక్తే లక్ష్యం

- విజయవాడలో 5న హైందవ శంఖారావం
- ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా కమిటీ
- జాతీయ ధార్మిక పరిరక్షణ బోర్డు అవశ్యం
- పాలకమండళ్లలో పెరుగుతున్న నేరగాళ్లు
- వారి నుంచి దేవాలయాలను రక్షించడమే మా లక్ష్యం




-హేమచందర్ కొలిపాక
94400 21108

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో గత నెలలో హుండీల ద్వారా రూ.3,68,90,834 నగదు, 560 గ్రాముల బంగారం, 9 కిలోల 30 గ్రాముల వెండి, ఆన్ లైన్లో రూ.1,16,429 ఆదాయం లభించింది. ఇదంతా మూడు వారాల ఆదాయం మాత్రమే. దీనికి విదేశీ నగదు అదనం.గత ఏడాదితిరుమల వెంకన్న గుడిద్వారా రూ. 1,365 కోట్లు ఆదాయం లభించిందని ఆలయ అధికారుల ప్రకటన.

2023లో శబరిమలకు అయ్యప్ప భక్తులు వచ్చే సీజన్లో రూ.357 కోట్లపైగా ఆదాయం వచ్చింది. ఆర్థిక ఇక్కట్లతో ఉన్న కేరళ ఆర్టీసీకి రూ.38.88 కోట్లు ఆదాయం వచ్చింది.

అధిక ఆదాయం ఉన్న దేవాలయాలపై కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది పది శాతం పన్ను విధించాలని బిల్లు చేసింది.

హిందూ ఆలయాలకు సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాన్ని సవరించి 1951లో ఒక చట్టం రూపొందించారు. ఆ చట్టం గురించి 1957 నాటి ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ పరిపాలనా శాఖ కమిషనర్ పైడి లక్ష్మయ్య ఇచ్చిన వివరణ ఏమిటంటే... 'గుడుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వాటికే వెచ్చించాలి. శాస్త్ర ప్రకారం ఆచార పద్ధతుల్లో అవసరమైన ఖర్చులకు వెచ్చించాలి. కట్టడాల పునర్ని ర్మా ణానికి వెచ్చించిన తర్వాత నౌకర్లకు, విద్యాసంస్థల్లో సంస సంస్కృత భాషాభివృద్ధికి, బీదవిద్యార్థుల వసతిగృహాలకు, కుష్ఠురోగుల శరణాలయములకు ఆది కూడా హిందువులకు మాత్రమే వెచ్చించాలి.'

భారత దేశంలో ఏ ప్రముఖ ఆలయాన్ని చూసినా కోట్ల రూపాయల ఆదాయం లభిస్తోంది. కానీ దేవాదాయ శాఖ పూర్వ కమిషనర్ పైడి లక్ష్మయ్య చెప్పినట్లు, ఆ ఆదాయాన్ని వెచ్చిస్తున్నారా అంటే లేదు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా పూజలు, ప్రసాదాలు, దర్శనాల ధరలు పెంచుకోవడం మీదే శ్రద్ధ. ఆలయాల్లో సిబ్బందిగా అన్యమతస్తుల నియామకం, ఆయా గుడుల వద్ద దుకాణాలు అన్యమతస్తులకు కేటాయింపు, ఆలయ పాలక మండళ్లలో రాజకీయ నాయకులు, వ్యాపారులకు చోటు... దీనిపై ఎన్నో ఏళ్లుగా హిందువులు మథనపడుతున్నారు. తెలంగాణలోని మెదక్ చర్చి అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ ప్రకటించినట్లు వార్తలొచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో యదేచ్ఛగా ఆలయాలపై దాడులు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలోనే ఆలయాల పరిరక్షణకు విశ్వహిందూ పరి షత్ ఆధ్వర్యంలో 5న విజయవాడలో 'హైందవ శంఖా రావం' నిర్వహించనున్నారు. ప్రభుత్వాల కబంధ హస్తాల్లో నలిగిపో తున్న దేవాలయాలకు స్వయంప్రతిపత్తి, ఆలయాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో హిందూ సంఘాలు కొన్ని అంశాలు ప్రధానంగా ప్రస్తావించనున్నాయి. దేవాలయాల్లో, దేవదాయ ధర్మదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని, దేవాలయాలు అన్నిటా పూజా, ప్రసాద కైంకర్య సేవలన్నీ అత్యంత భక్తిశ్రద్ధలతో, నాణ్యతతో నిర్వహించేలా చూడాలని,దాన్ని ఉల్లంఘించే దోషులను కఠినంగా శిక్షించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కూడా హిందువులు మాత్రమే ఉండాలని, దేవాలయాల ట్రస్టు బోర్డులలో రాజకీయ పార్టీలతో ప్రమేయం లేని హిందూ దైవభక్తులు మాత్రమే ఉండాలని, దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారుచేసిన నమూనా విధివిధానాలను అమలు చేయాలని కోరుతున్నాయి. దేవాలయాల పరిసరాలలోని దుకాణా లన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలని, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఇప్ప టికే అన్యాక్రాంతమైన ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. సికింద్రాబాద్లోని గుడిలో అమ్మవారి విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అన్యమ తస్తులుగా గుర్తించారు. అందుకే, హిందూ ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని మతిస్థిమితం లేనివారనే సర్టిఫికెట్లతో తప్పించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. హిందూ దేవాలయాల భూముల్లో అన్యమతస్తులు అక్రమంగా నిర్మించిన కట్టడాలన్నీ వెంటనే తొలగించాలని, దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మప్రచారానికి, సేవలకు మాత్రమే ఉపయోగించాలని, ప్రభుత్వ ప్రజాపాలనా కార్యాలకు వినియోగించరాదన్న డిమాండ్తో హిందువులు భావికార్యాచరణకు విజయవాడవైపు అడుగులు వేయనున్నారు.

**ప్రభుత్వ పెత్తనం ఎందుకు కూడదంటే...**

'దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ తొలగాలి.. ఈ అజెండాతోనే ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయాలపై నియంత్రణను హిందూ సంఘాలకే అప్పగించాలి' అని విశ్వహిందూ పరిషత్తు ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మిలింద్ పరాండే గతంలో పిలుపునిచ్చారు. దేవాలయాలకు చెందిన సుమారు 500 కిలోల బంగారాన్ని కరిగించి బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం ద్వారా రూ.11 కోట్ల వడ్డీ పొందినట్లు నాలుగేళ్ల కిందట మద్రాసు హైకోర్టుకు తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. ఆలయాల్లో దేవత, దేవుడికి భక్తులు నమ్మకంతో బంగారం, వెండి ఆభరణాలు సమర్పిస్తారు. వాటిని కరిగించి సొమ్ము చేసుకోవడమంటే వారి విశ్వాసాలను కాలరాయడమే. ఆలయాలకు ప్రభుత్వాలు సంరక్షకులుగా మాత్రమే వ్యవహరించాలి. కానీ దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యానంతరం ఆలయాలు పాలకుల, రాజకీయ నాయకుల అడ్డాగా మారాయి. భారత దేశంలో దేవాలయాల్లో సుమారు 3 నుంచి 4 వేల టన్నుల బంగారం ఉండవచ్చునని 2016లో వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేసింది. 2011లో కేరళలోని పద్మనాభస్వామి ఆలయంలో 1300 టన్నుల బంగారు ఆభరణాలున్నాయని పేర్కొన్నారు. తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఏటా 1.2 టన్నుల బంగారం వస్తుందని బిజినెస్ స్టాండర్డ్ గతంలో పేర్కొంది. ఇంత భారీ మొత్తాల్లో భక్తులు ఇచ్చిన బంగారాన్ని పాలకులు వడ్డీ కోసం కరిగించేయడం ధర్మమా? ఈ మాత్రానికి పాలక మండళ్లు ఎందుకు?

**పాలకమండళ్లలో నేరచరితులా?**

ఏపీలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలో ఎవరు అధికారంలో ఉన్నా నేర చరితులకు, అన్యమతస్తులకు పాలకమండళ్లలో చోటిచ్చారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వాలు పాలకమండళ్లను ప్రకటించిన వెంటనే అందులో నేరచరితుల గురించి పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. చివరికి ఈ నియామకం న్యాయస్థానం మెట్లెక్కాయి. ఎండోమెంట్ చట్టాలకు వ్యతిరేకంగా నేరచరిత్ర ఉన్న శరత్ చంద్రారెడ్డి డాక్టర్ కేతన్, సామినేని ఉదయభానులను టీటీడీ పాలకమండలిలో నియమించడాన్ని సవాలు చేస్తూ చింతా వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్ర యించారు. గతంలో విజయవాడ దుర్గ గుడి ట్రస్టోబోర్డు సభ్యురాలు సి.వెంకట నాగలక్ష్మికి చెందిన కారులో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు , ఆమె కుమారుడు సూర్య ప్రకాష్ గుప్తాపై కేసు నమోదు చేశారు. దీనికి దీంతో నాగలక్ష్మి ట్రస్టోబోర్డు పదవికి రాజీనామాచేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమ ల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలిలో అన్యమతస్తులను నియమించిన సందర్భాలు ఉన్నాయి. వైఎస్, జగన్ ప్రభుత్వాల్లో టీటీడీ చైర్మన్గా నియమితులైన భూమన కరుణాకరరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి క్రిస్టియన్ల విమర్శలు వచ్చాయి. సుబ్బారెడ్డి సతీమణి బైబిల్ పట్టుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో టీటీడీ బోర్డు సభ్యురాలిగా నాటి పాయకరావుపేట ఎమ్మెల్యే, ప్రస్తుత హోం మంత్రి వంగలపూడి అనితను నియమించారు. తాను క్రిస్టియన్ అని, తన హ్యాండ్బ్యాగ్లో ఎప్పుడూ బైబిల్ ఉంటుందని అనిత చెప్పిన వీడియో ఒకటి బయటకు రావడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో ఆమె బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

**ఆలయాల భూములు కబ్జా**

తిరుపతి వెంకన్నకు భక్తులు సమర్పించిన భూములను కూడా అమ్మేందుకు ప్రయత్నించడం భక్తుల ఆగ్రహానికి గురైంది. ఆంధ్ర ప్రదేశ్లో వివిధ దేవాలయాలకు చెందిన సుమారు 87 వేల ఎకరాల భూమిని అక్రమార్కులు ఆక్రమణకు గురైనట్లు దేవాదాయ శాఖ గుర్తించింది. అనధికార ఆక్రమణదారులు అద్దెలు చెల్లించడం లేదు. భూములను ఖాళీ చేయడం లేదు. గతంలో శ్రీకాకుళం నగరంలోని ఓ ఆలయానికి చెందిన భూములను కౌలుకు తీసుకున్న రైతులు డబ్బు లు చెల్లించడం లేదని నాటి మంత్రిసోదరులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఆలయ భూముల స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసిన దేవాదాయ శాఖ, తదుపరి మార్గదర్శకాల కోసం ఇటీవల ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అలిపిరిలోని హరేకృష్ణ రోడ్డులోని ప్రధాన భూమిని కులసంఘాలకు కేటాయిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గతంలో బీజేపీ ఆందోళన చేపట్టింది.

ప్రత్యామ్నాయం..

కోట్ల మంది భక్తుల విశ్వాసాలకు నిలయమైన దేవాలయాలను ప్రభుత్వం నుంచి తప్పిస్తే, వాటి పర్యవేక్షణ ఎలా సాగుతుంది? రాజులేని రాజ్యంలా ప్రతి ఒక్కరూ అధికారం చెలాయిస్తారు. దీంతో కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఊడిరదన్న చందంగా ఆలయ వ్యవస్థ తయారవుతుందన్న ఆందోళన హిందువుల్లో ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ధార్మిక వ్యవస్థ పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్తు ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మిలింద్ పరాండే దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలతో చర్చించి కొన్ని సూచనలు చేశారు. ఆలయాల నిర్వహణ బాధ్యతలు, నియంత్రణ కచ్చితంగా హిందూ సంఘాల చేతికే అప్పగించాలి. దేవుడిని నమ్మేవారికి మాత్రమే ఆలయాల్లో ప్రాతినిథ్యం కల్పించాలి. దీనికోసం న్యాయకోవిదులు, పీఠాధిపతులు, ఇతర వర్గాల ప్రముఖులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాల్లో ప్రొటోకాల్స్, బాధ్యతలను పూర్తిగా పరిశోధన చేసి ఒక డ్రాఫ్టు సిద్ధం చేశారు. ఎలాంటి సమస్యకైనా పరిష్కారం వెతికే దిశగా చర్యలు చేపట్టాం. రాష్ట్ర స్థాయిలో ధార్మిక కౌన్సిల్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. అందులో ధర్మాచార్యులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, హిందూ సమాజంలోని పెద్దలు, ఆగమ శాస్త్రం తెలిసిన అనుభవజ్ఞులు ఉంటారు. ఈ రాష్ట్రస్థాయి కౌన్సిల్స్.. జిల్లా స్థాయి కౌన్సిళ్లను ఎన్నుకుంటాయి. స్థానిక ఆలయాలకు ట్రస్టీలను నియమిస్తాయి. అన్ని వర్గాలను కలుపుకొని కౌన్సిళ్లను ఏర్పాటు చేస్తారు. తమ ప్రతిపాదనలతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కలిసి ప్రతిపాదనలు అందజేశారు. హిందూ ఆలయాల పరిరక్షణ కోసం అడుగు వేయాలన్న నిర్ణయం ఏదో ఒకటో రెండు రోజుల్లోనో జరిగింది కాదు. కొన్నేళ్లపాటు నిరంతరం వివిధ వర్గాల ప్రముఖులు, మేధావులతో చర్చించిన తర్వాత వేసిన అడుగు. చివరగా, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా జాతీయ స్థాయిలో ధార్మిక పరిరక్షణ బోర్డు కావాలని డిమాండ్ చేసిన విషయం గమనార్హం.

**శ్రీకాకుళం నుంచి 3 వేలమంది..**

హైందవ శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లా నుంచి 3 వేల మంది పైగా వెళుతున్నారు. 50 బస్సులు, 30 కార్లలో వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమ నిర్వహణలో సేవలందించేందుకు ఇప్పటికే 50 మంది విజయవాడ వెళ్లినట్లు వీహెచ్పీ జిల్లా నాయకులు లోకనాథం తెలిపారు

# కవిత "బీసీ" దీక్ష విమర్శల పాలు

- అధికారం కోల్పోయిన వేళ అంతట అవమానం
- వెలమ కులం నుండి రెడ్డి, మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలన్నీ విమర్శలు
- అధికారంలో ఉన్నప్పుడు బీసీ రిజర్వేషన్లను తగ్గించింది మీరు కాదా అని ప్రశ్న
- గత అసెంబ్లీ సమావేశాల్లో హరీష్ రావు, కేటీఆర్ లేకే అవకాశం ఇచ్చారని విమర్శలు
- బీసీలకు మాట్లాడేందుకు ఎందుకు అవకాశం కల్పించలేదు
- మండలిలో సైతం కవితనే ఎక్కువసేపు మాట్లాడారని ఆరోపణలు
- అగ్రకులమై ఉండి బీసీల కోసం ఎలా దీక్ష చేస్తావని ప్రశ్నలు
- బీసీల 32 శాతం రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించారని ప్రతిపక్ష పార్టీల విమర్శలు

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాత్మ జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చేపట్టిన నిరాహార దీక్ష విమర్శలకు దారి తీసింది. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని అగ్రకులం నుండి మొదలు ఎస్సీ ఎస్టీ నేతల వరకు మహిళా నాయకులు సైతం తీవ్ర విమర్శలు చేయడం భారత రాష్ట్ర సమితి పార్టీకి డామేజ్ అయిందని చెప్పొచ్చు. అగ్రకులంగా ఉన్న కల్వకుంట్ల కవిత బీసీల కోసం మాట్లాడమేమిటి దీక్ష చేయడం ఏమిటని వెలమ సామాజిక వర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఎంపీ మాధవినేని రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యే ప్రముఖ రాజకీయ విశ్లేషకులు గోనేప్రకాష్రావు మాట్లాడుతూ కవిత దీక్షపై అభ్యంతరం వ్యక్తం చేశారు.మహా నుభావులు సమాజానికి అందించిన మేలును గుర్తుచేసుకొని ఆదర్శ ప్రాయంగా ఉండాల్సిన రోజును నిందన వ్యక్తం చేసి సావిత్రిబాయి పూలేను అవమాన ప్రచారని విమర్శలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై ఒక్క భారత రాష్ట్ర సమితి మినహా అన్ని రాజకీయ పార్టీల స్వచ్ఛంద సంస్థలు విద్యార్థి నిరుద్యోగ సంస్థల నుండి కవితతో పాటు మాజీ సీఎం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులపై విమర్శల దాడులు ఎక్కుపెట్టారు. పనిలో పనిగా మీడియా అంతా చర్చ సైతం జరుగుతుంది. ఒకవైపు కేటీఆర్కు ఈడి, ఏసిబి నోటీసుల పర్వం కొనసాగుతుండగా తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దీక్ష చేపట్టి పార్టీని విమర్శల పాలు చేసి మరింత ఇబ్బందుల్లో పడేసిందనే చెప్పాలి. భారతీయ జనతా పార్టీ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కవిత బీసీల గురించి మాట్లాడడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఆరోపణలు చేశారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లు పది మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వలేదని రెండు మంత్రి పదవులు ఇచ్చి మూడో మంత్రి పదవిగా ఉన్న ఈటెల లాంటి బీసీ నేతను అవమానపరిచింది మీరు కాదా అని తీవ్ర ఆరోపణలు చేశారు. జాగృతిలో పనిచేసే కాంగ్రెస్ పార్టీలో చేరిన సంధ్యారెడ్డి సైతం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తీవ్రంగా విమర్శించారు. లిక్కర్ రాణి అని సంబోధిస్తూ అసలు నువ్వు జాగృతి నాయకురాలువా టిఆర్ఎస్ నేతవా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం చేసి నేడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందిస్తూ ఏఐసిసి నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో బీసీ గణన జరుగుతున్న తరుణంలో ఇతర రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండే అవకాశం లేదని అందుకే టిఆర్ఎస్ బిజెపిలు మాట్లాడుతున్నాయని స్పందించారు. బీసీలకు ఉన్న 33% రిజర్వేషన్లు ఉన్న బీసీలకు కేసీఆర్ హయంలో సగానికి పైగా తగ్గించి తీరని అన్యాయం చేశారని దేశవ్యాప్తంగా బీసీలపై చర్చలు జరుగుతున్న తరుణంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలు బిసి ఉద్యమాన్ని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపణలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అన్యాయం చేసిన టిఆర్ఎస్ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాబోయే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేయాలని రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ఆరోపణలు చేశారు. సావిత్రి బాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలి. చాలా మంది కులం లేదని, కులరహిత సమా జం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్పారు. కానీ, భారత దేశంలో కులాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మొక్కాలి. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేది.1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారు. పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. ఇందిరమ్మ రాజ్యమ ని ఇవాళ గొప్పలు చెప్పుర్రు. ఆమె హయాంలోనూ మండల్ కమి షన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" ఆమె మండిపడ్డారు. దీనిని ఖండిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారని మంత్రి పొన్నం వ్యాఖ్యలు చేశారు. కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు..బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు అధికారం పోగానే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేయడం చర్చకు దారి తీసింది. ఎన్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్కు జ్యోతి రావు పూలే పేరు పెట్టుకున్నామని సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించడం విశేషం. ఈ విధంగా రాష్ట్రంలో బీసీ గణన జరుగుతున్న తరుణంలో అగ్రకులాలు సైతం బీసీ జపం చేయడం ఇది రాజకీయ ఉనికిని కాపాడుకోవడంతో పాటు భవిష్యత్తు రాజకీయం ప్రశ్నార్థకమేనని భావించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష విమర్శలకు దారితీసిందని చెప్పక తప్పదు.

# బిజినెస్

## 25 నూతన శాఖలను ప్రారంభించనున్న హెచ్డిఎఫ్సి మ్యూచువల్ ఫండ్

ముంబై – భారతదేశంలోని ప్రముఖ మ్యూచువల్ ఫండ్ హౌస్ల లో ఒకటైన హెచ్డిఎఫ్సి మ్యూచువల్ ఫండ్ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో 25 కొత్త శాఖలను ప్రారంభించనుంది . సంస్థ తన పరిధిని విస్తరించేందుకు మరియు దేశంలో మ్యూచు వల్ ఫండ్స్లో పెట్టుబడిని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలలోఈశాఖలప్రారంభం ఒకభాగం. నూతనంగా ప్రారం భిం చనున్నశాఖలు భరత్పూర్, భుసావల్, వం౦చా, బోపాల్, వాకాడ్, చిత్తోర్గఢ్, జల్నా, అజంగఢ్, పూర్నియా, సీతాపూర్, బస్తీ, అర్రా, బద్లాపూర్, కాశీపూర్, ఫిరోజ్పూర్, బరా సత్, బెర్హం పూర్(ముర్షిదాబాద్), బోల్పూర్, కొల్లం, ఖమ్మం, హోసూరు, హసన్, నాగర్కోయిల్, విజయనగరం మరియు తంజావూరులో వుండనున్నాయి. కొత్త శాఖలు హెచ్డిఎఫ్సి ఏఎంసిని దేశంలో అత్యంత అందుబాటులో ఉన్న సంపద సృష్టికర్తలలో ఒకటిగా నిలపటంతో పాటుగా ప్రతి భారతీయునికి సంపద సృష్టికర్తగా ఉండాలనే సంస్థ యొక్క లక్ష్యాన్ని నొక్కి చెబుతాయి. ఈ విస్తరణ హెచ్డిఎఫ్సి మ్యూచువల్ ఫండ్ నెట్వర్కు దేశవ్యాప్తంగా 250కి పైగా బ్రాంచ్లకు పెంచుతుంది. ఈ ముఖ్యమైన విస్తరణపై హెచ్డిఎఫ్సి ఏఎంసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ – సీఈఓ శ్రీ నవనీత్ మునోత్ మాట్లాడుతూ, " ప్రతి భారతీయుడికి సంపద సృష్టికర్తగా ఉండటమే హెచ్డిఎఫ్సి ఏఎంసి వద్ద మా లక్ష్యం. దేశవ్యాప్తంగా 25 కొత్త శాఖల జోడింపు దీనిని ప్రతిబింబిస్తుంది. సమగ్ర పెట్టుబడి పరిష్కారాలను అందించడం ద్వారా ప్రతి భారతీయుడు దేశ ఆర్థిక వృద్ధి కథనంలో అర్థవంతంగా పాల్గొనేలా అవకాశాలను కల్పించనున్నాము" అని అన్నారు.

## మ్యూజిగల్ ఎడ్యుటెక్ ప్రతిష్టాత్మక మైలురాళ్లు



హైదరాబాద్ : సంగీత విద్య కోసం భారతదేశం యొక్క ప్రీమియర్ హైబ్రిడ్ ప్లాట్ఫారమ్ గా వెలుగొందుతున్న, ముజిగల్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశం అంతటా 100ం అకాడమీ భాగస్వామ్యాలను అధిగమించడంతో పాటుగా 2024లో 8,000ం మంది విద్యార్థులతో వృద్ధి చెందుతున్న కమ్యూనిటీగా ముందుకు సాగుతుంది. ఈ విజయాలను స్మరించుకోవడానికి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు తమిళనాడు నుంచి ముజిగల్ తమ భాగస్వాములు, ఉపాధ్యాయులు, కార్పొరేట్ ఉద్యోగుల కోసం ఒక గొప్ప వేడుక కార్యక్రమం నిర్వహిస్తోంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్లతో ముజిగల్ యొక్క బలమైన సహకారాన్ని ప్రదర్శిస్తూ ఆల్ఫ్రెడ్, రాక్స్కూల్, ప్రోక్రాఫ్ట్ మరియు యమహాతో సహా సంగీత విద్య మరియు వాయిద్యాలలో గ్లోబల్ లీడర్లచే ఈ మైలురాయి వేడుకను జరుపుకుంటుంది.

ఈ క్రమంలో ముజిగల్ ఇటీవల కర్ణాటకకు చెందిన దాని భాగస్వాములు మరియు ఉపాధ్యాయుల కోసం విజయవంతమైన మీట్ – మింగిల్ పార్టీని నిర్వహించింది. "ముజిగల్ విజయగాథ మా భాగస్వాములు, ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల అంకితభావానికి నిదర్శనం" అని ముజిగల్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి అన్నారు. "ఈ వేడుకలు వారి కృషిని గౌరవించటానికి మరియు సంగీత విద్య ను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా భాగస్వామ్య లక్ష్యం బలోపేతం చేయడానికి ఒక అవకాశం" అని వివరించారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్లలోకి తమ కార్యక్రమాలను విస్తరించాలని ముజిగల్ లక్ష్యంగా పెట్టుకుంది, సంగీత విద్యను మరింత సరసమైనదిగా మరియు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానుంది. సంగీత నైపుణ్యాన్ని పెంపొందించడం మరియు అర్థవంతమైన గ్లోబల్ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడంపై దృష్టి సారించడంతో, ముజిగల్ రాబోయే సంవత్సరాల్లో స్థిరమైన వృద్ధికి మరియు నిరంతర ఆవిష్కరణలకు సిద్ధంగా ఉంది.

## ఈ ఏడాదిలోనూ ఐపీఓల సందడి




వచ్చే వారంలో మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు పలు సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఏకంగా 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందులో మూడు మెయిన్ బోర్డ్ నుంచి కాగా.. నాలుగు ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. మరో 6 కంపెనీలు దలాల్ స్ట్రీట్లో లిస్ట్ కానున్నాయి.

**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ :** హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓ సబ్స్క్రిప్షన్ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఫార్మా కంపెనీలకు గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజినీరింగ్ ఉపకరణాలు, అత్యంత సంక్లిష్ట విడిభాగాలు సరఫరా చేసే ఈ సంస్థ ఐపీఓ ద్వారా రూ.410.05 కోట్లు నిధుల్ని సమీకరించాలని నిర్ణయించుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.210 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.200.05 కోట్ల విలువైన షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.133 –140గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.14,980 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

**క్యాపిటల్ ఇన్ఫ్రా :** రూ.1,578 కోట్ల నిధుల్ని సమీకరించాలనే లక్ష్యంతో క్యాపిటల్ ఇన్ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ (%ఝుజూఖ్ఝ్రీ ×అటత్ము ౧తీబర్ ×అజత్ ఖూా%) ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.99 –100గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ సబ్స్క్రిప్షన్ జనవరి7న మొదలై 9తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10.77 కోట్లు తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 5.01 కోట్ల షేర్లు జారీ చేయనుంది. ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.15వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

**క్వాడ్రంట్ ఫ్యూచర్ :** భారత రైల్వేలకు చెందిన కవచ్ ప్రాజెక్ట్ కింద అధునాతన కంట్రోల్, సిగ్నలింగ్ వ్యవస్థల ఆవిష్కరణ కోసం పరిశోధనలు చేసే సంస్థ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ ఐపీఓ ఈనెల 7న ప్రారంభమై 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.275– 290 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.290 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు) కోసం రూ.14,500 వెచ్చించాలి.

**ఎస్ఎంఈ విభాగంలో.. :** నాలుగు ఎస్ఎంఈ సంస్థలు కూడా వచ్చే వారం ఐపీఓకు వస్తున్నాయి. ఇండోబెల్ ఇన్సులేషన్ లిమిటెడ్ ఐపీఓ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.10.14 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.46 గా కంపెనీ నిర్ణయించింది. బీఆర్ గోయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.85.21 కోట్లు నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.128 –135గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా 63.12 లక్షల కోట్ల తాజా షేర్లు జారీ చేయనుంది. మార్కెట్ నుంచి రూ.54.60 కోట్ల నిధుల్ని సమీకరించాలనే ఉద్దేశంతో డెల్టా ఆటోక్రాఫ్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 38.88 లక్షల షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 3.12 లక్షల షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి వివరాల్ని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. జనవరి 7న మరో సంస్థ అవాక్స్ అపెరల్స్ అండ్ ఆర్నమెంట్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. మార్కెట్ ద్వారా రూ.1.92 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.70గా కంపెనీ ప్రకటించింది. బీఆర్గోయల్, డెల్టా ఆటోక్రాఫ్, అవాక్స్ అపెరల్స్ మూడు ఐపీఓల సబ్స్క్రిప్షన్ విండో జనవరి 7న మొదలై 9న ముగియనుంది.

**లిస్టింగ్లు ఇవే..** మెయిన్ బోర్డుకు చెందిన ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ షేర్లు జనవరి 7న మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. సబ్స్క్రిప్షన్ ముగిసేసరికి అనూహ్య స్పందన సొంతం చేసుకున్న ఈ షేర్ల లిస్టింగ్ కోసం మదుపర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఎస్ఎంఈ విభాగం నుంచి టెక్నికెమ్ ఆర్గానిక్ లిమిటెడ్ (జనవరి 7), లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్ (జనవరి 8), పరమేశ్వర్ మెటల్ (జనవరి 9), ఫ్యాబ్టెక్ టెక్నాలజీస్ క్లీన్రూమ్ (జనవరి 10) దలాల్ స్ట్రీట్లో ఎంట్రీ ఇవ్వనున్నాయి.

## 2025లో రియల్ ఎస్టేట్ 25% వృద్ధి



భారతీయ రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ రంగం 2024లో చెప్పుకోదగ్గ వృద్ధిని సాధించింది, మారుతున్న మార్కెట్ పరిస్థితులకు తగినట్లుగా దాని స్థిరత్వం మరియు అనుసరణను ప్రతిబింబిస్తుంది. పర్యావరణ అనుకూలత, సాంకేతికత మరియు ప్రీమియం జీవన ప్రమాణాలను జోడించడం ద్వారా మారుతున్న వినియోగదారుల అం చనాలతో ఈ రంగం అభివృద్ధి సమలేఖనం చేయడంతో ఈ సంవత్సరం కీలకమైనది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ మరియు ఢిల్లీ–ఎన్సిఆర్ వంటి టైర్ 1 నగరాలు సాంప్రదాయకంగా రియల్ ఎస్టేట్ రంగం లో ఆధిపత్యం చెలాయిస్తుండగా, 2024 టైర్ 2 నగరాల పెరుగుదలను గుర్తించింది. ఈ ఉద్భవిస్తున్న కేంద్రాలు మెరుగైన జీవన నాణ్యత, విశాలమైన జీవనం మరియు ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నాయి, సౌలభ్యం, అధునాతన సాంకేతికత మరియు స్థిరత్వానికి ప్రాధాన్యతనిస్తూ గృహ కొనుగోలుదారులకు మరింత ఆకర్షణీయంగా మారాయి. పట్టణ వలసలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు పునర్వినియోగపరచలేని ఆదాయాలు మెట్రోపాలిటన్ కేంద్రాలకు ఆచరణీయ ప్రత్యామ్నాయాలుగా వాటి స్థితిని మరింత సుస్థిరం చేశాయి.

జనవరి మరియు సెప్టెంబర్ మధ్య లగ్జరీ గృహాల విక్రయాలు 37.8% వృద్ధిని నమోదు చేయడంతో, 2024లో లగ్జరీ హౌసింగ్ గణనీయమైన పురోగతిని సాధించింది. వెల్నెస్–ఆధారిత సౌకర్యాలు, విస్తారమైన లేఅవుట్లు మరియు ప్రైవేట్ అవుట్డోర్ స్పేస్లను కలిగి ఉండే ప్రాపర్టీలను కోరుతూ, నాన్–రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐలు)తో సహా సంపన్న కొనుగోలుదారులచే ఈ పెరుగుదల నడపబడింది. హై–ఎండ్ ప్రాపర్టీలు ప్రీమియం లివింగ్ మరియు సంపూర్ణ జీవనశైలికి పర్యాయపదంగా మారాయి. యువ నిపుణులు మరియు అణు కుటుంబాలు ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి, దాదాపు 60% మంది కొనుగోలుదారులు 35 ఏళ్లలోపు ఉన్నారు. ఈ జనాభా మార్పు, దీర్ఘకాలిక పెట్టుబడిగా రియల్ ఎస్టేట్ పై పెరుగుతున్న అవగాహనను నొక్కి చెబుతుంది. డెవలపర్లు తమ ప్రాజెక్టలో గ్రీన్–సర్టిఫైడ్ ప్రాపర్టీస్, ఎనర్జీ–ఎఫెక్టివ్ డిజైన్లు మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను ఏకీకృతం చేయడం ద్వారా ప్రతిస్పందించారు, పర్యావరణ అనుకూలమైన మరియు టెక్–అవగాహన ఉన్న గృహాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చారు.

## 6 నుంచి స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపీఓ




స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ తన ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) జనవరి 6, 2025న ప్రారంభించబోతుంది, జనవరి 8, 2025న ముగుస్తుంది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.133 – రూ.140 ధర శ్రేణిని నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 107 షేర్ల కోసం బిడ్ వేయాలి, ఆ తర్వాత 107 గుణితాల్లో ఉండాలి. మొత్తం రూ. 210 కోట్ల వరకు సమీకరించే ఈ ఐపిఓ ద్వారా వచ్చిన నిధులను యంత్రాలు, పరికరాల కొనుగోలు, అప్పుల చెల్లింపులు, సబ్సిడరీ అయిన S2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్లో పెట్టుబడులు, వ్యూహాత్మక పెట్టుబడులు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియో గిం చనున్నారు. కంపెనీ గ్లాస్–లైన్డ్, స్టెయిన్లెస్ స్టీల్, నికెల్ అల్లాయ్ పరికరాలను తయారు చేస్తూ, ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలకు సేవలందిస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో టాప్ స్పెషలైజ్డ్ ఇంజినీరింగ్ పరికరాల తయారీదారులలో ఒకటిగా నిలిచిన ఈ సంస్థ ఎన్ఎస్ఐ 500 లోని 30 ఖాతాదారులను కలిగి ఉంది. ఇది 11,000 ఉత్పత్తులను సంఫరా చేయగా, ఎనిమిది తయారీ యూనిట్ల ద్వారా పనిచేస్తోంది. ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్, మోతీలాల్ ఓస్వాల్ లీడ్ మేనేజర్లుగా, కే ఫిన్ టెక్నాలజీస్ రిజిస్ట్రార్గా వ్యవహరిస్తున్నారు. బుక్ బిల్డింగ్ ప్రాసెస్ ద్వారా నిర్వహించే ఈ ఐపీఓ లో, 50% సంస్థాగత పెట్టుబడిదారులకు, 15% నాన్–ఇన్స్టిట్యూషనల్ బిడ్డర్లకు, 35% రిటైల్ బిడ్డర్లకు కేటాయింపులు ఉంటాయని తెలిపారు.


## టయోటా కిర్లోస్కర్ మోటార్ స్కేల్స్ అప్ అంగన్వాడీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




కమ్యూనిటీ అభివృద్ధికి తన అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ , కర్నాటక ప్రభుత్వ సహకారంతో, దాని ఫ్లాగ్షిప్ టయోటా అంగన్వాడీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ విస్తరణను ప్రకటించింది 400 మంది అంగన్వాడీ వర్కర్లకు ఒకరోజు ఓరియంటేషన్ మరియు శిక్షణా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రామనగర సీఈవో దిగ్విజయ్ బోడ్కే ఐఏఎస్, మహిళా శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.సి.పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణ పిల్లల అభివృద్ధిని పెంపొందించడానికి ఆధునిక బోధనా పద్ధతులు మరియు సాధనాలతో ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం ఈ శిక్షణ లక్ష్యం.

ఈ సందర్భంగా జిల్లా పంచాయితీ రామనగర సిఇఓ దిగ్విజయ్ బోడ్కే ఐఎఎస్ మాట్లాడుతూ, "టయోటా అంగన్వాడీ అభివృద్ధి కార్యక్రమం వంటి ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా మా కమ్యూనిటీల సంక్షేమం కోసం టయోటా కిర్లోస్కర్ మోటార్ వారి అచంచలమైన నిబద్ధతను మేము అభినందిస్తున్నాము. సంపూర్ణ శిశు అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రారంభ విద్య నాణ్యతను పెంపొందించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు మరియు కేంద్రాల సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. TKM, జిల్లా పంచాయతీ, కర్నాటక ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మరియు సంఘం మధ్య సహకారం ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యాలు అర్థవంతమైన మార్పును ఎలా తీసుకువస్తాయో చెప్పడానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ. ఈ ప్రయత్నానికి మద్దతు ఇస్తున్నందుకు మేము గర్విస్తున్నాము మరియు రామనగర జిల్లాలోని పిల్లలు మరియు కుటుంబాల జీవితాలను మార్చడంలో దాని నిరంతర ప్రభావాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నామన్నారు.

## ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలు వేగవంతం చేసిన కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ



కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యూనివర్సిటీ , సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ (సెర్బ్), డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డిబిటి), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఇసిఎంఆర్), మరియు భారత ప్రభుత్వం మద్దతుతో అనేక ప్రభావవంతమైన పరిశోధన ప్రాజెక్టుల ద్వారా న్యూరోఫార్మకాలజీలో గణనీయమైన పురోగతిని సాధిస్తోంది.

ఈ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తూ, కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రొఫెసర్ డాక్టర్ కాకర్ల రామకృష్ణ మరియు అతని బృందానికి సెర్బ్ నుండి రూ. 42.7 లక్షల గ్రాంట్ లభించింది. వారి పరిశోధన డయాబెటిస్ మెల్లిటస్ మరియు ఇస్కీమిక్ స్ట్రోక్ వంటి కొ–మార్బిడ్ పరిస్థితులలో గ్లూకోజ్–ప్రేరిత వాస్కులర్ మరియు మెదడు గాయాలపై దృష్టి పెడుతుంది. ప్లేట్లెట్ మరియు బ్రెయిన్ మైటోకాన్డ్రియల్ ఫంక్షన్లను అన్వేషించడం మరియు సాంప్రదాయ , విప్లవాత్మక సహజ యాంటీడయాబెటిక్ మరియు యాంటీ ప్లేట్లెట్ ఏజెంట్లను ఉపయోగించడం ద్వారా, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన చికిత్సలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పేటెంట్ పొందిన సహజ ఉత్పత్తి సూత్రీకరణలకు దారితీయవచ్చు, ఈ విస్తృతమైన మరియు తీవ్రమైన పరిస్థితులకు చికిత్స చేయడంలో కొత్త ఆశను అందిస్తుంది.

"కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో మా పరిశోధన సాధనలు కేవలం విద్యా శ్రేష్ఠతకు మించినవిబీ ఇది ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే స్థిరమైన పరిష్కారాల మార్గదర్శకత్వం గురించి," అని వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి . పార్థ సారథి వర్మ అన్నారు. "న్యూరోఫార్మకాలజీ మరియు వినూత్నమైన డ్రగ్ డెలివరీ సిస్టమ్లోని ఈ ప్రాజెక్టు మానవాళి అభివృద్ధికి శాస్త్ర, సాంకేతిక సరిహద్దులను అధిగమించటానికి మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి. మేము భవిష్యత్ నాయకులకు విద్యను అందించటమే కాకుండా ప్రపంచంలో గణనీయమైన మార్పును తీసుకురావడానికి అంకితమైన బాధ్యతాయుతమైన ఆవిష్కర్తలను కూడా తీర్చిదిద్దుతున్నాము.." అని అన్నారు.

## ఏథర్ 450ని ప్రవేశపెట్టిన ఏథర్ ఎనర్జీ



బెంగళూరు: ఈవీ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ మరిన్ని కొత్త అప్డేట్స్తో తీర్చిదిద్దిన 2025 ఏథర్ 450ని నేడు ప్రవేశపెట్టింది. 450 ఎక్స్ మరియు 450 ఎపెక్స్ స్కూటర్లలో ఇప్పుడు మరింత అదనపు భద్రత కోసం మూడు వేర్వేరు మోడ్స్తో మల్టీ–మోడ్ ట్రాక్షన్ కంట్రోల్ మరియు నగర ట్రాఫిక్లో మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించేందుకు మేజిక్ ట్విస్ట్ టిఎం పొందుపర్చబడ్డాయి. "పనితీరుకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ఏథర్ 450 తీర్చిదిద్దబడింది. మేము సంవత్సరాల తరబడి, నిరంతరం సాఫ్ట్వేర్ మరియు హార్డ్వేర్ను మెరుగుపర్చుకోవడం ద్వారా 450 ఉత్పత్తుల లైనప్ పనితీరును మరింత మెరుగుపర్చడంపై దృష్టి పెడుతున్నాం. సాధారణంగా అత్యంత ఖరీదైన మోటర్సైకిళ్లలో కనిపించే మల్టీ–మోడ్ ట్రాక్షన్ కంట్రోల్ లాంటి ఫీచర్లను జోడించడం ద్వారా 2025 ఏథర్ 450 భద్రతా ప్రమాణాలను మరింతగా మెరుగుపర్చాం. మరింత నియంత్రణ, స్థిరత్వంతో వివిధ రకాల రహదారులకు అనుగుణంగా డ్రైవ్ చేసేందుకు వాహనదారుకు ఈ ఫీచర్లు ఉపయోగపడుతాయి. 450 ఏపెక్స్ మరియు రిజ్టా తర్వాత ఇప్పుడు 450 ఎక్స్ లో కూడా మేజిక్ ట్విస్ట్ టిఎం ను ప్రవేశపెడుతున్నాం. దేశవ్యాప్తంగా స్కూటర్ వాహనదారులకు ఈ లేటెస్ట్ అప్డేట్లు, మరింత మెరుగైన రైడింగ్ అనుభూతిని అందించగలవని ఆశిస్తున్నాం " అని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్నీత్ ఎస్ ఫోకెలా తెలిపారు.

## ఫ్యూచర్-రెడీ వర్క్ఫోర్స్ కోసం 2025 హ్యూమన్ రిసోర్సెస్ పోకడలు



మనం 2024ని ముగించినప్పుడు, టాలెంట్ విభాగం పరిధి గణనీయమైన మార్పుకు లోనైంది అని స్పష్టంగా తెలుస్తుంది. హైబ్రిడ్ వర్క్ మోడల్స్కు నిరంతర అనుసరణ, ఉద్యోగుల శ్రేయస్సుపై పునరుద్ధరణ, సంస్థ వ్యాప్తంగా కృత్రిమ మేధస్సు (%ూ×%), ఆటోమేషన్కు సంబంధించి వేగవంతమైన ఏకీకరణ, ఉద్యోగాలను మెరుగుపరచడం, రీస్కిల్ చేయడం మరియు రీమాజిన్ చేయడం వంటి వాటికి ఈ ఏడాది ఎక్కువగా గుర్తింపు లభించింది. ఈ పురోగతులు ఉన్నప్పటికీ, ప్రతిభను నిలుపుకోవడం, నైపుణ్యం పెంపొందించడం, నాయకత్వ అభివృద్ధి వంటి సవాళ్లు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. అందరూ 2025 కోసం వేచి చూస్తుండగా, హ్యూమన్ రిసోర్సెస్ విభాగానికి చెందిన నాయకులు తమ ప్రాధాన్యతలను మార్చుకుంటున్నారు–రియాక్టివ్ చర్యల నుంచి చురుకైన వ్యూహాలకు మారడం అనేది నేటి శ్రామిక శక్తి అవసరాలను మాత్రమే కాకుండా రేపటి కోసం ఎదురుచూస్తుంది. అదే విధంగా, 2025లో హెచ్ఆర్ను రూపొందించే పోకడలు ఉద్యోగులతో లోతైన సంబంధం, నైపుణ్య నిర్మాణం, మరియు తెలివిగా ప్రతిభ నిర్వహణకు సాంకేతికతను వృద్ధి చేయడంపై దృష్టి పెడతాయి. హైబ్రిడ్ బృందాలు, పలు–తరాల వర్క్ఫోర్స్, ఆధునిక పని వాతావరణాల అనిశ్చితుల నిర్వహణలో సమర్థవంతమైన నాయకత్వం కీలకంగా ఉంటుంది. నాయకత్వ అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టే కంపెనీలు సంస్థాగత పనితీరులో 25% వృద్ధిని చూస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. నాయకత్వం సంస్థపై సుదూర ప్రభావాన్ని చూపే సంస్కృతిని సృష్టిస్తుంది. ఉద్యోగులు ఉండడానికి ఎంచుకునే ప్రధాన కారణం అదే. దానితో సంస్థ, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాయకత్వ అంచనాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కానీ, సమర్థవంతమైన నిలుపుదల వ్యూహాల అవసరం ఎన్నడూ లేనంతగా ఉంది. టాప్ టాలెంట్ను ఉంచుకోవడం దీర్ఘకాలిక విజయానికి కీలకమని గ్రహించిన కంపెనీలు ఇప్పుడు రిక్రూట్మెంట్ నుంచి రిటెన్షన్ వైపు దృష్టి సారిస్తున్నాయి. నిలుపుదల అనేది ఇకపై ప్రామాణిక ప్రయోజనాలను అందించడం మాత్రమే కాదు–ఇది విభిన్న అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన ఉద్యోగి అనుభవాలను రూపొందించడం ఆధారంగా ఉంటుంది.

## ఘనంగా నేవీ విన్యాసాలు

■ ఆసక్తిగా తిలకించిన సీఎం చంద్రబాబు ■హాజరైన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ ■సందర్శకులను ఆకట్టుకున్న హెలికాప్టర్ విన్యాసాలు, హాక్ యుద్ధవిమానాలు ■ మంత్రముగ్దులను చేసిన నేవీ బ్యాండ్ సంగీత ప్రదర్శన ■నేవీడే ప్రదర్శనలో ఉత్కంఠ రేపిన ట్యాంకర్లు భారీ పడవలు ■ ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశం -దాన్ని సద్వినియోగం చేసుకుందాం



విశాఖపట్నం : నేవీ డే ఉత్సవాల్లో భాగంగా విశాఖ సముద్రతీరంలో నిర్వహించిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు సహా ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు. సీఎం చంద్రబాబుకు నావికాదళ సిబ్బంది గౌరవ వందనం చేశారు. విశాఖ ఆర్కే బీచ్లో తూర్పు నావికాదళం నిర్వహించిన సైనిక విన్యాసాలకు స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విన్యాసాలు చూసేందుకు వచ్చిన వారితో ఆర్కే బీచ్ రద్దీగా మారింది. ముఖ్య అతిథిగా హాజరైన చంద్రబాబుకు పారా గ్లైడర్ జ్ఞాపికను అందించారు. సీఎం చంద్రబాబుతో కలిసి ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగణమనతో సైనిక విన్యాసాలు ప్రారంభమయ్యాయి. సందర్శకులను హెలికాప్టర్ విన్యాసాలు, హాక్ యుద్ధవిమానాలు ఆకట్టుకున్నాయి. డోర్నియర్, బోయింగ్ విమాన విన్యాసాలతో నావికాదళం తన శక్తిని ప్రదర్శించింది. గాల్లో ఎగురుతున్న హెలికాప్టర్ నుంచి నేరుగా సముద్రంలోని పడవలోకి దిగిన సైనికులు ఉగ్రవాదుల చేతుల్లో బంధీలుగా ఉన్నవారిని సురక్షితంగా ఎలా రక్షిస్తారో ప్రదర్శించి చూపించారు. శత్రువుల ఆయిల్ రిగ్ నమూనాలను సైనికులు ఎలా ధ్వంసం చేస్తారో ప్రత్యక్షంగా చూపించడం ఎంతగానో ఆకట్టుకుంది. యుద్ధభూమిలో వేగంగా దూసుకుపోయే ట్యాంకర్లు భారీ పడవలు నేవీడే ప్రదర్శనలో పాల్గొని విన్యాసాలు చేశాయి. నేవీ బ్యాండ్ సంగీత ప్రదర్శనతో సందర్శకులు మంత్రముగ్దులయ్యారు. నావికుల విన్యాసాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఈ పర్యటన చాలా సంతోషకరంగా ఉంది: అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. విశాఖకు ఎన్నోసార్లు వచ్చినా ఈ పర్యటన చాలా సంతోషకరంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. నావికాదళ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నావికాదళానికి అభినందనలు తెలిపి, వారి ధైర్యానికి హ్యాట్సాఫ్ చెప్పారు. నావికాదళ క్రమశిక్షణ చూస్తే ఎంతో ముచ్చటేస్తుందన్న సీఎం, పాకిస్తాన్తో యుద్ధంలో విశాఖ నావికాదళం కీలకపాత్ర పోషించిందని గుర్తు చేసుకున్నారు. తన జీవితంలో విశాఖపట్నానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్న సీఎం, హుద్హుద్ సమయంలో నేవీ సాయం మరువలేనిదని కొనియాడారు. ఎలాంటి ఆపద వచ్చినా సాయంలో నేవీ ముందుంటుందని, తుపాను సమయంలో మత్స్యకారులను కాపాడుతోందన్నారు. దేశరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధి కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఓషన్ ఎకానమీలో ఇంకా మనం ప్రవేశించలేదని తెలిపారు. ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని పేర్కొన్నారు. తూర్పునౌకాదళం విశాఖలో ఉండటం మన అదృష్టమన్న సీఎం, విశాఖపట్నం అంటేనే ఒక ప్రశాంతత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్కు ఆర్థిక రాజధాని: విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్కు ఆర్థిక రాజధాని అని, త్వరలోనే ఇక్కడకి మెట్రో రైలు వస్తుందని వెల్లడించారు. విశాఖ నాలెడ్జ్ హబ్గా, టూరిజం హబ్గా వర్ధిల్లనుందన్న సీఎం, మోదీ త్వరలో రైల్వేజోన్కు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. విశాఖకు త్వరలో మెట్రో రైలు కూడా రాబోతోందన్నారు.

# ప్రముఖ అణు శాస్త్రవేత్త చిదంబరం కన్నుమూత..

## ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలువురు సంతాపం

చెన్నై: ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం (88) కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజగోపాల చిదంబరం చెన్నైలో జన్మించారు. 1974లో జరిపిన పోఖ్రాన్-1, 1998లో నిర్వహించిన పోఖ్రాన్-2 అణు పరీక్షల్లో పాలు పంచుకున్న అణుశాస్త్రవేత్తగా రాజగోపాల చిదంబరం అరుదైన ఘనత సాధించారు. బార్క్ డైరెక్టర్ గా వ్యవహరించిన ఆయన.. అణుశక్తి కమిషన్‌కు చైర్మన్ గానూ సేవలందించారు. అణుశక్తి విభాగం కార్యదర్శిగా, భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. 1975 సంవత్సరంలో పద్మశ్రీ, 1999లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను సత్కరించింది. రాజగోపాల చిదంబరం మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా సంతాపం తెలిపారు. "భారత అణు కార్యక్రమ నిర్మాతల్లో రాజగోపాల కీలకమైన వ్యక్తి. దేశ శాస్త్రీయ, వ్యూహాత్మక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చే. దేశం మొత్తం ఆయ నకు రుణపడి ఉంటుంది. ఆయన సేవలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం అని ప్రధాని మోదీ కొనియాడారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాజగోపాల చిదంబరం మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా సంతాపం తెలియజేశారు. "భారతదేశ అణుశక్తి విభాగానికి నాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం మరణం విచారకరం. దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షలలో ఆయన పాత్ర చిరస్మరణీయం. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు



# గ్రామాభివృద్ధిని విస్మరించిన నాటి సర్కారులు

■ సమాజంలో వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోలేదు ■ సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాల అంతరాలు తొలగట్లేదు ■ ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయి ■ కోవిడ్ సమయాన మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలందించాం ■ 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో ప్రధాని మోడీ

ఢిల్లీ: దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దిల్లీలో నిర్వహించిన 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత



ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు.

దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

కొవిడ్ సమయంలో భారత్లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా



చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు.

పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. పీఎం-కిసాన్ పథకం కింద, కేంద్రం రైతులకు రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# విధేయత ప్రతిజ్ఞలో తడబడ్డ కమలా హారిస్

## సామాజిక మాధ్యమాల్లో విమర్శలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈక్రమంలో తాజాగా కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన విధేయత ప్రతిజ్ఞలో హారిస్ తడబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. దీంతో ఆమెపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 119వ కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా సభ్యులు విధేయత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రతిజ్ఞలో 'నేను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జెండాకు విధేయత చూపుతాను' అని అభ్యర్థులు వ్యాఖ్యానించాలి. అయితే, హారిస్ జెండాను విస్మరించి ప్రతిజ్ఞ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈక్రమంలోనే పలువురు నెటిజన్లు హారిస్ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కమలా హారిస్ విధేయత ప్రతిజ్ఞను సలాడ్ చేసేశారని ఒకరు కామెంట్ చేయగా.. 'సెనెట్ ఫ్లోర్లో విధేయత ప్రతిజ్ఞను తప్పుగా పలికి హారిస్ దేశాన్ని అవమానించారు' అని మరొకరు రాసుకొచ్చారు. 'చరిత్రలో అత్యల్ప ఐక్యూ కలిగిన అధ్యక్ష అభ్యర్థి కమలాహారిస్' అని మరో నెటిజన్ విమర్శించారు. ఇదిలాఉండగా.. కమలాహారిస్కు సంబంధించిన మరో వీడియో సైతం వైరల్గా మారింది. అందులో సెనెట్లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో కమలా హారిస్ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇతర సభ్యులతో కలిసి నవ్వుతూ కనిపించారు. ఈసందర్భంగా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ.. 'అమెరికా ఓ బుల్లెట్ను తప్పించుకుంది' అని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచార బృందం మాజీ సహాయకుడు చెస్టర్ టామ్ వ్యాఖ్యానించారు. ఇది నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత బిడ్డలదే

■ నిర్లక్ష్యం చేస్తే ఆస్తి హక్కు రద్దు ■ తేల్చి చెప్పిన సుప్రీంకోర్ట్

న్యూఢిల్లీ : కన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి బిడ్డలదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బాధ్యతను విస్మరించిన కొడుకులు, కూతుళ్లకు ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. తల్లిదండ్రుల ఆస్తిని తీసుకుని, వారి బాగోగులు చూడకుండా వదిలేసిన ఓ ప్రబుద్ధిడి కేసుపై తీర్పునిస్తూ సుప్రీం కోర్ట్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కన్నతల్లి :** వృద్ధాప్యంలో ఉన్న అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పాడు. దీనితో అతని కన్నతల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయిం చింది. ఈ కేసును విచారించిన జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం, ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. "బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుంది. ఈ చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునళ్లు - కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయి. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తి హక్కులను తిరిగి తమకే దక్కేలా చేయాలని కోర్టును ఆశ్రయించవచ్చు. ట్రైబ్యునళ్లు కూడా ఇలాంటి ఆదేశాలు ఇవ్వవచ్చు. తద్వారా వయోధికులకు ఆర్థికపరమైన భరోసా లభిస్తుంది" అని ధర్మాసనం పేర్కొంది.

**ఆస్తి కావాలి - కానీ తల్లిదండ్రులు వద్దు!** మధ్యప్రదేశ్ చిత్తార్పుర్కు చెందిన ఓ మహిళ తన కుమారుడికి కొంత ఆస్తిని గిఫ్ట్ డీడ్ రూపంలో రాసిచ్చింది. కానీ అతని ఆశ అక్కడితో తీరలేదు. తల్లిదండ్రులను పట్టించుకోకపోవడమే కాకుండా, మిగిలిన ఆస్తిని కూడా ఇచ్చేయాలని కోరుతూ వారిపై దాడి చేశాడు. దీనితో బాధితురాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైన పరిస్థితుల్లో ఆ గిఫ్ట్ డీడ్ను రద్దుచేసి ఆస్తిపై తమ హక్కును పునరుద్ధరించాలని ఆ వృద్ధ మహిళ వేడుకుంది. దీనిపై విచారణ జరిపిన



సబ్డివిజనల్ మేజిస్ట్రేట్ గిఫ్ట్ డీడ్ను రద్దుచేసి వయోధికుల ఆస్తి హక్కును పునరుద్ధరించారు. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం కూడా ఈ తీర్పును సమర్థించింది. అయితే, హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆ తీర్పును కొట్టివేసి కుమారుడికే ఆస్తి దక్కుతుందని పేర్కొంది. బాధిత మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించగా వృద్ధ దంపతుల హక్కులను పునరుద్ధరించింది. కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేసింది. ఫిబ్రవరి నెలాఖరులోగా కన్న తల్లిదండ్రులకు తిరిగి ఆస్తిని అప్పగించాలని పేర్కొంటూ కుమారుడికి ఆదేశాలు జారీచేసింది.

# ఇదే రకం దీక్ష

## ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్షపై అనుమానాలు

### దీక్ష ప్రాంతంలో లగ్జరీ వ్యానిటీ వ్యాన్

### చర్చనీయాంశంగా మారిన పీకే తాజా వ్యవహారం



పట్నా: బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తోన్న సంగతి తెలిసిందే. పట్నాలోని గాంధీమైదాన్లో మహాత్ముడి విగ్రహం వద్ద ఈ నిరశన చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ ఓ లగ్జరీ వ్యాన్ ఉండటం చర్చనీయాంశమైంది. ఆ వ్యాన్ ప్రశాంత్కిశోర్కు చెందినదే. అందులో ఏసీ, కిచెన్, బెడ్రూం వంటి సకల సదుపాయాలు ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన ఆ వాహనం .. వేదిక పక్కన ఉండటంతో నెట్టింట్లో పలు వ్యాఖ్యానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి స్పందిస్తూ.. "ఆ వ్యాన్ అక్కడ ఉండటం అసలు సమస్య కానే కాదు. ఇక్కడ పట్టించుకోవాల్సిన అంశం విద్యార్థుల భవిష్యత్తు. పీకే ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే దానిని మధ్యలోకి లాగుతున్నారు" అని విమర్శించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈక్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు. విద్యార్థుల సమస్య పరిష్కారం అయ్యేవరకు నా నిరశన కొనసాగుతుందని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు

# అమెరికాలో చరిత్ర సృష్టించిన భారతీయ సంతతి



■ తొలిసారిగా యుఎస్ పార్లమెంట్లో ఆరుగురు ప్రమాణ స్వీకారం ■ 12 సంవత్సరాల క్రితం ఒకరు మాత్రమే ■ ఈసారి అరుగురు భారత సంతతి వ్యక్తులు విజయం

వాషింగ్టన్ః భారతీయులు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా తమదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు అమెరికా ప్రతినిధుల సభలో భారతీయ అమెరికన్లు తమ ఆధిపత్యాన్ని నెలకొల్పారు. ఇంత పెద్ద సంఖ్యలో భారతీయ-అమెరికన్లు ప్రతినిధుల సభ సభ్యులుగా ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. వీరిలో డాక్టర్ అమీ బెర్రీ, సుహాస్ సుబ్రమణియన్, శ్రీ తానేదార్, రో ఖన్నా, రాజా కృష్ణమూర్తి, ప్రమీలా జయపాల్ ఉన్నారు.

ఎంపీ డాక్టర్ అమీ బెర్రీ సోషల్ మీడియా ఎక్స్లో ఒక పోస్టు పంచుకున్నారు. అందులో 'నేను 12 సంవత్సరాల క్రితం మొదటిసారి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఇండియన్-అమెరికన్ కమ్యూనిటీ నుండి ఏకైక ఎంపీని. ఆ తర్వాత ముగ్గురు ఎంపికయ్యారు. అమెరికన్ చరిత్రలో నిలిచిపోయే క్షణమిది' అంటూ అమీ బెర్రి రాసుకొచ్చారు. 'కానీ ఇప్పుడు మేము ముగ్గురు కాదు.. ఆరుగురు ఉన్నాం. రాబోయే సంవత్సరాల్లో కూడా అమెరికా పార్లమెంట్లో మన కమ్యూనిటీకి చెందిన వారి సంఖ్య పెరుగుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. %ఖూ% హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ సభ్యునిగా, బెరా వరుసగా ఏడవసారి ఎన్నికయ్యారు. కాలిఫోర్నియా నుండి ప్రతినిధిగా ప్రమాణం చేశారు. అతను మొత్తం 6 మంది భారతీయ-అమెరికన్ ఎంపీల ఫోటోను కూడా పోస్ట్ చేశారు. సుహాస్ సుబ్రమణియన్ ప్రతినిధుల సభ సభ్యునిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారు. తన కుటుంబం, హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్తో కలిసి ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేస్తూ, సుబ్రమణియన్ ఈ రోజు నా మొదటి పని దినం అని రాశారు. అమెరికా పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేయడం గర్వంగా భావిస్తున్నన్నారు. ఖన్నా, కృష్ణమూర్తి, జైపాల్ వరుసగా ఐదోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అమెరికా హౌస్ స్పీకర్గా మైక్ జాన్సన్ మరోసారి ఎన్నికయ్యారు. ఆయనకు మొత్తం 218 ఓట్లు వచ్చాయి. కాగా, ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ నాయకుడు హకీమ్ జెఫ్రీస్కు మొత్తం 215 ఓట్లు వచ్చాయి. ఈ విజయం తనకు దక్కిన పెద్ద విజయమన్నారు. కాగా, స్పీకర్ ఎన్నికకు ముందు సొంత పార్టీకి చెందిన కొందరు నిరసన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులలో సౌత్ కరోలినాకు చెందిన రాల్ఫ్ నార్మన్, టెక్సాస్కు చెందిన కీత్ సెల్ఫ్ ఉన్నారు. ఇద్దరు హౌస్ రిపబ్లికన్లు ప్రారంభంలో ఇతర అభ్యర్థులకు మద్దతు ఇచ్చారు.

నేడు విజయవాడలో విశ్వ హిందూ పరిషత్

# 'హైందవ శంఖారావం' భారీ సభ

## హాజరవుతున్న వివిధ ప్రాంతాల హిందూ సంఘాల ప్రతినిధులు

విజయవాడ: ఎప్పటినుంచో హిందూ దేవాలయాల పరిరక్షణ, నిర్వహణ హిందువుల చేతిలోనే ఉండాలంటూ డిమాండ్ చేస్తున్న విశ్వ హిందూ పరిషత్ విజయవాడలో ఆదివారం నాడు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తోంది. " హైందవ శంఖారావం " పేరుతో విజయవాడ సమీపంలోని కేసరపల్లిలోని 30 ఎకరాల మైదానంలో సభ జరగబోతున్నట్టు విహెచ్‌పి నేత గోకరాజు గంగరాజు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకూ ఈ సభ జరగబోతుంది. దీనికి వివిధ ప్రాంతాల నుంచి హిందూ సంఘాల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సభ ఉద్దేశం, ప్రధాన డిమాండ్లు ఇవే..!

1) హిందూ దేవాలయాల్లో, దేవదాయ ధర్మదాయ శాఖలో పనిచేస్తున్న అన్య మత ఉద్యోగులను తొలగించాలి

2) అన్ని దేవాలయాల్లోనూ పూజ ప్రసాద కైంకర్య సేవలన్నీ భక్తిశ్రద్ధలతో జరిగేలా చర్యలు చేపట్టాలి. దాన్ని ఉల్లంఘించే వారికి కఠిన శిక్షలు ఉండాలి.

3) దేవాలయాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లోనూ హిందువులు మాత్రమే ఉండాలి

4) దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయాలకు సంబంధం లేని హిందూ భక్తులు మాత్రమే సభ్యులు గా ఉండాలి

5) దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారు చేసిన నమూనా పద్ధతిలోనే విధివిధానాలు ఉండాలి

6) దేవాలయాల పరిసరాల్లోని దుకాణాలు అన్ని హిందువులకు మాత్రమే కేటాయించాలి

7) దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి.

8) హిందూమతంపై హిందూ ఆలయాలపై కుట్రపూరితంగా దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి

9) దేవాలయాల భూముల్లో అన్యమతస్తులు అక్రమంగా




నిర్మించిన కట్టడాలను తొలగించాలి

10) దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి, సేవలకు మాత్రమే ఉపయోగించాలి. ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాలకు వినియోగించరాదు.

ఈ కీలక డిమాండ్లతో రేపు జరగబోయే హైందవ శంఖారావ సభకు భారీ ఎత్తున ప్రజలు రానున్నట్టు నిర్వాహకులు చెబుతున్నారు.

**ఏపీలో 27 వేల ఎకరాల దేవాలయాల భూమి అన్యాక్రాంతం**

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకూ ఎన్నో వేల దేవాలయాలు దెబ్బతిన్నాయని అలాగే చాలా ఆలయాల జీర్ణోద్ధరణ జరగాల్సి ఉందని విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు చెబుతున్నారు. ఒక్క ఏపీలోనే 27 వేల ఎకరాల హిందూ దేవాలయాల భూమి అన్యాక్రాంతమైందని అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకుని దేవాలయాలకు అప్పగించాలనేది తమ ప్రధాన డిమాండ్ గా ఏపీ విశ్వవిందు పరిషత్ నేత సత్యం చెబుతున్నారు. ఈ సభ కోసం వచ్చే హిందూ భక్తులు సోదరుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు విశ్వ హిందూ పరిషత్ చెబుతోంది.

# డిల్లీ ఎన్నికలకు భాజపా తొలి జాబితా విడుదల

## కేజ్రీవాల్ కు పోటీగా బరిలోకి మాజీ ఎంపీ.. పర్వేశ్వర్మ

## ఇదే స్థానానికి మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించిన కాంగ్రెస్

ఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. రాజకీయ వేడి మాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నాయి. తాజాగా భారతీయ జనతా పార్టీ ) దిల్లీ ఎన్నికల కు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు పోటీగా మాజీ ఎంపీని బరిలోకి దింపింది. తొలి జాబితాలో 29 స్థానాలకు భాజపా అభ్యర్థులను ప్రకటించింది. న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ పర్వేశ్వర్మ పేరును ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో న్యూదిల్లీ నియోజకవర్గ పోరు ఆసక్తికరంగా మారింది.

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ.. 2014 నుంచి 2024 వరకు పశ్చిమ దిల్లీ నుంచి లోక్సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దిల్లీ చరిత్రలో ఓ లోక్సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం.

ఇక, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి పోటీగా కల్కాజీ స్థానం నుంచి మరో మాజీ ఎంపీ రమేశ్ బిధూడీని నిలబెట్టింది. ఇటీవలే ఆమ్ఆద్మీ పార్టీ నుంచి భాజపాలో చేరిన మాజీ మంత్రి కైలాశ్ గహ్లోత్కు ఈ ఎన్నికల్లో టికెట్ దక్కింది. బిజ్వాసన్ నుంచి ఆయన పోటీ చేయనున్నట్లు భాజపా ప్రకటించింది. దిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీ లవ్లీ కూడా గతేడాది కమలదళంలో చేరగా.. తాజా జాబితాలో గాంధీనగర్ స్థానం నుంచి నిలబెట్టింది.




70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమందిని ప్రకటించింది.

# అమెరికన్లు సంతోషంగా లేరు: ట్రంప్



బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్, జో బైడెన్ విధానాలకు ఆయన మద్దతు ఇస్తుంటారు. ట్రంప్, జిన్‌పింగ్ వంటి నేతలతోపాటు భారత ప్రధాని నరేంద్ర మోదీపైనా జార్జ్ సోరోస్ గతంలో విమర్శలు గుప్పించారు. 2023లో అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని అమెరికా కు చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక భారతీయ స్టాక్ మార్కెట్లను కుదిపేసిన సంగతి తెలిసిందే. దానిపై సోరోస్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదమయ్యాయి. అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు దారితీస్తుందని వ్యాఖ్యానించడాన్ని భాజపాతో పాటు ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. మెస్సి అర్జెంటీనాకు చెందిన స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు కాగా.. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హిల్లరీ (2009-13) విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు

# మెస్సి, జార్జ్ సోరోస్‌కు అమెరికా అత్యున్నత పౌర పురస్కారం..



వాషింగ్టన్: తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ది ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం' కు ఎంపికైన వారి జాబితాను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ఈ జాబితాలో యూఎస్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి హిల్లరీ క్లింటన్, స్టార్ ఫుట్‌బాల్ దిగ్గజం లియొనెల్ మెస్సి, ప్రముఖ బిలియనీర్, జార్జ్ సోరోస్ తో మొత్తం 19 మంది పేర్లు ఉన్నాయి. అమెరికా కాలమానం ప్రకారం వైట్‌హౌస్‌లో శనివారం మధ్యాహ్నం ఈ పురస్కార ప్రదానం ఉంటుంది. వీరంతా అమెరికా ఉన్నతికి, ప్రపంచ శాంతి కోసం వారివారి రంగాల్లో కృషి చేశారని ఈ సందర్భంగా బైడెన్ కొనియాడారు. ప్రముఖ వ్యాపారవేత్త హంగేరియన్- అమెరికన్ జార్జ్ సోరోస్ ప్రపంచ కుబేరుల్లో ఒకరు. అమెరికా చరిత్రలోనే విజయవంతమైన ఇన్వెస్టర్‌గా ఎదిగారు. ప్రజాస్వామ్యం, పారదర్శకత, భావప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే వ్యక్తులు, సంస్థలకు నిధులు అందిస్తున్నారు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ ద్వారా మానవ హక్కుల పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం 70కిపైగా దేశాల్లో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.



## బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్

- శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశం
- గత బడ్జెట్లోని ప్రతిపాదనలు, అమలు తదిర అంశాలపై చర్చ
- బడ్జెట్ కేటాయింపై పై అధికారులకు మంత్రి సూచనలు

తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః గత బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బడ్జెట్ పై శాఖాపరమైన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధికారులను బడ్జెట్ కి కేటాయించే అంశాలపై తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ లో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని దానిని మెనూ ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ లో పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు వారికి అందించే యూనిఫామ్స్ , పుస్తకాలు ఇతర వస్తువులు అందించాలన్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన విధంగా మోడ్రన్ దోభిఘట్ లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కుల వృృత్తులకు ప్రాధానత్య ఇవ్వాలని సూచించారు. కుల వృృత్తులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి వృృత్తి వారి నుండి అధునాతన వస్తువులు మట్టి పాత్రలు కప్స్ , వాటర్ బాటిల్స్ తయారు చేసే మట్టి పాత్రల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మరోసారి సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ ప్రతిపాదనల పై మరోసారి చర్చించనున్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్,కమిషనర్ బాల మాయాదేవి ,గురుకుల సెక్రటరీ సైదులు ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణపై పోలవరం ప్రాజెక్టు ప్రభావం ఎంత..?

- అధ్యయనానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలి
- నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- సమావేశంలో పాల్గొన్నమంత్రి ఉత్తమ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి రేవంతడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం తెలంగాణ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదలశాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎం రేవంతడ్డికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని అధికారులు వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎం రేవంతడ్డికి అధికారులు తెలియజేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పించిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః అజ్మీర్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరవున చాదర్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా , ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నేతలు హాజరయ్యారు.

# కుల వృత్తులు ధ్వంసం

- అగ్రకుల పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి
- సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రోత్సహించాలి
- కేంద్రం చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి రూ.20లక్షలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
- ఈ నెల 23న మదనపల్లిలో కురుమల రాష్ట్ర మహా సభ
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః అగ్రకుల పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు కుల వృఎత్తులు ధ్వంసం అయ్యాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య ధ్వజమెత్తారు. కేంద్రం చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలని, అలాగే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటాల వల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వస్తాయని, రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకై బీసీలు ఐకమత్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్లోబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం జబ్బాల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేష్, ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రామకృష్ణ, రవియాదవ్, నిఖిల్, బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. తెలుగు రాష్ట్రలలో ఉన్న మాదిరిగా అన్ని రాష్ట్రాలలో ఫీజు రియంబర్స్మెంట్ స్కీం, ప్రతి ఒక్కరికి స్కాలర్ షిప్ మంజూరు చేయాలన్నారు, హాస్టళ్లకు,, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని, బీసీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం లాంటి స్కీములు దేశమంతట అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసిల డిమాండ్లు బీసీల అభివృఎద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృఎషి చేస్తుందన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 సంవత్సరాలుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు జరిపాము. 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపాం. వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాము. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 3 డిమాండ్లను పరిష్కరించింది. 1. జాతీయ బిసి కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హోదా, 2. కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివిద వృత్తుల వారికి 90కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్చలు తీసుకోంది. జీవోలు జారీ చేశారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెటు బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజురియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం కాలేదు. బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తే అదికూడా సకారం అవుతుంది. ఇది ప్రజాస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు–వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. గతంలో పాలించిన పార్టీలు బి.సి.లను విస్మరించారు. బిజెపి పార్టీ అభివృద్ధికి మౌళిక చర్చలు తీసుకుంటుంధన్నారు. ప్రధానమంత్రి మోడి స్వయాన సమాజాన్ని ఒప్పించి బి.సి ల అభివృద్ధికి మౌళిక, సమగ్ర చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

**సమావేశంలో ఈ తీర్మానాలు ఆమోదించారు –**

1. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.
2. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృఎద్ధికి విద్యా అభివృఎద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
3. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.
4. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలి.
5. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.
6. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెటులో 20వేల కోట్లు కేటాయించాలి.
7. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లు 20 నుంచి 40 శాతంకు పెంచాలని కోరారు.
8. కురుమలకు రెండు రాష్ట్రాలలో రాజకీయ ప్రాతినిధ్యం జనాభా ప్రకారం కల్పించాలి.

## కేసీఆర్ జపం లేకుండా రేవంత్ ఉండలేరు


- రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాల కోరు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేశారు
- తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెచ్చింది ఏమీలేదు
- మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః కాంగ్రెస్ హామీలపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇప్పుడు చేతులెత్తేస్తున్నారంటూ మండిపడ్డారు. తులం బంగారం, రైతు భరోసా, ఏకకాలంలో రుణమాఫీ ఏమయ్యాయని ప్రశ్నించారు. శనివారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో అడ్డగోలు, పనికిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నారని విమర్శించారు. తులం బంగారం ఇవ్వడానికి బంగారం దొరుకుతలేదా అంటూ ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అలాగే ఏక కాలంలో రుణమాఫీ ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులు ప్రమాణ పత్రం ఎందుకు రాసివ్వాలని అడిగారు. రెండో పంటకు రైతు భరోసా ఇస్తారా లేదా అని వరుస ప్రశ్నలు సంధించారు. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మమ్మల్ని ప్రశ్నించిన రేవంత్.. కనీసం రెండో పంటకు ఇవ్వడం లేదని వ్యాఖ్యలు చేశారు. నువ్వు చీఫ్ మినిస్టర్ వా.. కటింగ్ మాస్టర్ వా అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జపం లేకుండా రేవంత్ ఉండలేరంటూ సెటైర్ విసిరారు. రేవంత్ రెడ్డి అబద్దాల కోరు అని.. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణకు గుండు సున్నా తెచ్చారని కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరోవైపు రైతుభరోసాపై ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అలాగే ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. రైతు భరోసా ఇచ్చింది లేదు.. రుణమాఫీ సక్కగా చేసింది లేదు.. పెన్షన్ పెంచింది లేదు. ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు..కానీ.. ఆగమేఘాల మీద అనవసరమైన వాటి కోసం వేల కోట్ల ఖర్చు పెట్టేందుకు మనసొచ్చిందా? నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు.. అక్షరం మార్పు కోసం అక్షరాల 1000 కోట్ల ఖర్చా? వెయ్యి కోట్లు కాదు లక్ష కోట్లు ఖర్చుపెట్టినా.. తెలంగాణ అస్థిత్వాన్ని చెరపలేవు! నాలుగు కోట్ల గుండెలపై కెసిఆర్ చేసిన సంతకాన్ని మార్చలేవు..! అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుక

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను నూతన సంవత్సరంలో అందజేస్తాం అని మాజీ ఎమ్మెల్యే మల్కాజ్ గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతలు భాగంగా మైనంపల్లి హనుమంతరావు గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించి నాయకులను గ్రేటర్ ఎన్నికలకు రెడీ కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే రైతుబంధు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ల పెంపు, అరుణమాఫీ ఇలాంటి పథకాలు ప్రారంభమవుతాయని ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడే బీసీ రాజకీయ శిక్షణా శిబిరం

- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో శిబిరం
- ఘట్ కేసర్ లోని జెకే కన్వెన్షన్ వేదిక
- పంచాయతీ ఎన్నికలు బీసీల పాత్ర అవగాహన సదస్సు
- ప్రాధినిధ్యం వహిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ప్రాణం పెట్టి పంచాయతీ గెలుద్దాం
- పల్లె నేలుదాం, ఢిల్లీ నేలుదాం అనే నినా నినాదంతో ముందుకు
- పార్టీలకు అతీతంగా నేతల హాజరు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తార తమ స్థాయిలలో బీసీ ఉద్యమ శక్తులు పోరాడిన ఫలితంగా తెలంగాణ రాష్టంలో కుల జన గణన పూర్తయింది. బీసీల జన సంఖ్య 55 శాతం అని మీడియాలో వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు కోసం మేం ఆమరణ దీక్ష చేయడం జరిగింది. కుల గణన జరిగింది. ఇక స్థానిక సంస్థలలో అమలు42 శాతం అంశం ముందుకు వచ్చింది. ఈ అంశాన్ని తీసుకున్న కవిత బీసీ ఉద్ధరణ కోసమే తాను పుట్టినట్టు మాట్లాడుతుంది. గతంలో 33 శాతమున్న బీసీ రిజర్వేషన్ లను బి ఆర్ ఎస్ పార్టీనే కదా 23 శాతానికి తగ్గించిందని కాంగ్రెస్ విమర్శిస్తుంది. ఇలా పరస్పరం విమర్శించుకుంటాయి. పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ బీసీ సమాజాన్ని అయోమయానికి గురి చేస్తుంటాయి. వీరి వాదనలు నమ్మి బీసీ సమాజం మళ్ళీ చీలికలకు గురవుతుంది. రెండు వర్గాలుగా మూడు వర్గాలుగా పార్టీల వారీగా చీలి ఇగ మనతో కాదులే అని నిరాశ నిస్పృఎహలకు గురై మళ్లీ అగ్రకులాలకే అధికారాన్ని కట్టబెట్టే ప్రమాదం వుంటుంది. దీని కోసమే అగ్ర కుల పార్టీల ఈ హైడ్రామా నడుస్తుంది. ఈ పరిస్థితులలో వాస్తవ పరిస్థితిని అంచనా వేసుకోవాలి. కీడెంచి మేలెంచాలి. బీసీ సమాజం గెలిచే వ్యూహాన్ని రచించుకోవాలి ఈ రాష్ట్రంలో ఉన్న అగ్రకులాల నాయకత్వంలో నడుస్తున్న రాజకీయ పార్టీలు ఏవి కూడాను బీసీ నినాదాన్ని వాడుకోవడమే తప్ప బీసీలకు మేలు చేసే ఉద్దేశం ఏమీ వుండదు.ఇగ మన బీసీ మేధావులు, రాజ్యాంగ నివుణులు 42 శాతం అమలు రిజర్వేషన్ అమలు చేయడం అంత త్వరగా జరిగేది కాదు, దీనికోసం సుదీర్ఘమైన ప్రక్రియ అవసరం ఉంటుందని తెలియజేస్తున్నారు. దీన్ని అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి దృఎఢమైన చిత్తశుద్ధి ఉండాలి. కేంద్రం ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి. ఇవ్వాళ ఈ పరిస్థితి ఉందా అంటే లేదనే సమాధానం వస్తుంది. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వం బీసీ కాదు. కేంద్రంలో ఉన్నది బీసీ రిజర్వేషన్ వ్యతిరేక ప్రభుత్వం. కనుక ఇది జరిగేది కాదని మేధావులు, రాజ్యాంగ నివుణులు తెలియజేస్తున్నారు. ఇంకోవైపు పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయడానికి వీలులేని సంకట పరిస్థితి ఏర్పడింది. బీసీ రిజర్వేషన్ అంశం తేల్చేదాక ఎన్నికలు జరపకూడదని అంటే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది. దీనివల్ల ప్రగతి పల్లె ప్రగతి ఆగిపోతుందని వాదిస్తుంది. అది నిజమే. అయినా మొండిగా పోతే 42 శాతం అమలు జరుగక పోగా బీసీ సమాజానికి నాయకత్వానికి గ్యాప్ వస్తుంది. అటు చూస్తే కేంద్రం, ఇటు చూస్తే రాష్ట్ర ప్రభుత్వం, గతంలో బీసీలకు ద్రోహం చేసిన పార్టీ...వీరి మధ్య దున్నపోతుల కొట్లాటలు లేగల కాలు ఇరిగినట్టు బీసీల పరిస్థితి ఏర్పడింది. దీని నుండి చాకచక్యంగా బీసీ నాయకత్వం బయటపడాలి. వీరందరి కుట్రలను ఓడించి బీసీ సమాజాన్ని గెలిపించుకోవాల్సి వుంది. కాంగ్రెస్ తను ఇచ్చిన హామీ 42 శాతానికి కట్టుబడి ఉండగలిగితే సంతోషమే. లేదా గతంలో మీడియాలో వచ్చినట్టు 23 శాతం చట్టబద్ధంగా 19 శాతం పార్టీ పరంగా అనే వాదనను ముందుకు తేవచ్చు కూడా. అన్నింటికీ బీసీ సమాజం సిద్ధంగా ఉండాలి. ప్లాన్ ఏ, కాకుంటే ప్లాన్ బి. మిగతా పార్టీలు కూడా కాంగ్రెస్ ను విమర్శిస్తూ మేము కూడా బీసీలకు మేలు చేయడానికే అన్నటు 19 శాతం పార్టీ పరంగా ఇవ్వ వచ్చు. పార్టీ పరంగా ఇచ్చే రిజర్వేషన్ వల్ల బీసీలకు మరింత ఎక్కువగా నష్టం జరుగుతుంది. ఎందుకంటే 23 శాతం రిజర్వేషన్లు ఉన్న గ్రామాలలో ఏ పార్టీ అయినా బీసీనే పోటీలో పెట్టాల్సి వుంటుంది. కానీ వారిచ్చే మిగతా 19 శాతానికి సంబంధించి ఒక గ్రామంలో ఒక పార్టీ బీసీని పెడితే ఆ గ్రామంలో ఇంకో పార్టీ అగ్రకులానికి ఇస్తుంది. అన్ని పార్టీలు బీసీలనే దించిన ఇచ్చినా, ఒక అగ్రకుల వ్యక్తి స్వతంత్రంగా పోటీ చేసే అవకాశం వుంటుంది. అప్పుడు కచ్చితంగా అందరూ బీసీలు ఓడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రకంగా ఆ 19 శాతం బీసీలకు ఇవ్వడం అనేది బీసీలను బలిపెట్టడానికే అవుతుంది. ఇవ్వలేదనకుండా అవకాశం ఇవ్వడం, ఇచ్చి మరింత నష్టం చేయడమే అవుతుంది. దీనితో బీసీ సమాజం తీవ్రంగా నష్టపోతుంది. ఇన్ని కుట్రల మధ్య బీసీ నాయకత్వాన్ని ఎలా గెలిపించుకోవాలి. ఎన్ని ప్రశ్నలు వేసుకున్న చివరికి మిగిలేది ఒక్కటే సమాధానం బీసీల ఐక్యతే ఫైనల్. బీసీల ఐక్యత తప్ప మరో మార్గం లేదు. ఇక్కడ బీసీ నాయకత్వం పార్టీలకతీతంగా వ్యవహరించాల్సి ఉంది. ప్రతి పల్లెలో ఇద్దరు ముగ్గురు బీసీలు పోటీ పడకుండా గెలువుకు దగ్గర ఉన్న బీసీని ఉమ్మడి అభ్యర్థిగా నిర్ణయించుకోవాలి. ఒక రాజకీయ పార్టీలో ఒక అభ్యర్థికి టికెట్ ఇవ్వడానికి ఎంతో ప్రక్రియ వుంటుంది. బీసీ సమాజం కూడా పంచాయతీ ఎన్నికలకు కంటే ముందుగానే అంతర్గతంగా ఎన్నికలు పెట్టుకొని ఒక అభ్యర్థిని నిర్ణయించుకోవాలి. దానికి అందరూ కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయాలి. అగ్రకులాల కుట్రలతో తమలోని చైతన్యాన్ని జావ గారి పోకుండా నిరంతరం ఉత్తేజపరచుకోవాలి. ఇక బీసీ సమాజానికి వెన్ను దన్నుగా తీన్మార్ మల్లన్న ఉంటాడు. గౌరవ రిటైర్డ్ అయ్యే అధికారి చిరంజీవులు నాయకత్వంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం బీసీ సమాజానికి కావాల్సిన జ్ఞాన సంపదను సమకూర్చుతుంది. ఉద్యమకారులుగా మేము బీసీ గెలువు కోసం పబ్బతి పడతాము. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇస్తే 42 మందిమి ఉద్యమకారులము ఆమరణ దీక్ష చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆ మాటకు నేను కట్టుబడి ఉన్నాను. ఈ ఆమరణ దీక్ష 42 శాతం ఇవ్వలేని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. బీసీల ఐక్యత కోసం పట్టే పబ్బతి ఇది. దేశానికి స్వాతంత్రం వచ్చాక చెలరేగిన హిందూ ముస్లిం గొడవలను నెహ్రూ ప్రభుత్వం ఆపలేకపోయినప్పుడు గాంధీజీ చేసిన ఆమరణ దీక్ష హిందూ ముస్లింల మధ్య గొడవలను ఆపింది. ఐక్యతను సాదించింది. ప్రస్తుతం బీసీల మధ్య ఐక్యత కోసం ఆమరణ దీక్ష చేయడానికి ముందుగా వ్యక్తిగతంగా నేను నా సంసిద్ధతను తెలియచేస్తున్నాను. అదేవిధంగా మిగతా నా ఉద్యమ సోదరులకు కూడా సిద్ధం కావాలని పిలువునిస్తున్నాను. దీంతోపాటు బీఆర్ఎస్ కవిత కూడా బీసీల కోసం ఉద్యమిస్తానంటుంది. కాబట్టి కవిత కూడా ఈ 42 మందిలో ఒకరు కావాలని కోరుకుంటున్నాను. పల్లె పంచాయితీ గెలువు కోసం బీసీ ఉద్యమకారులుగా మేం చేయగలిగింది మా దగ్గర మిగిలింది ఒక్కటే. అది మా ప్రాణం మాత్రమే. కాబట్టి ప్రాణం పెట్టి పల్లెల్లో బీసీలను గెలిపిస్తామని ప్రమాణం చేస్తున్నాం. ప్రాణం పెట్టి పల్లె పంచాయితీ గెలుద్దాం,పల్లె నేలితేనే డిల్లి నేలుతం. శష భిషలు లేకుండా పంచాయితీ యుద్ధంలోకి దిగాలని బీసీ సమాజాన్ని ఆహ్వానించారు.

## మంత్రి సీతక్క హామీతో విధుల్లోకి చేరిన గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ సంఘం

తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా రాష్ట్రవ్యాప్తంగా2102 పనిచేస్తున్నారు డిసెంబర్ 16వ తారీకు నుండి జనవరి 3వ తారీకు వరకు సమ్మె కొనసాగించాము పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కమా సమస్యలపై తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జనవరి మూడో తారీఖున చర్చలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీతక్క హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా2102 గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు విధులకుచేరారు ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి , మంత్రి సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.శరత్ కి,గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్ రెడ్డికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆదివాసి గిరిజన బిడ్డలకు న్యాయం జరగలేదని ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులను సెక్రటేరియట్ పిలిపించి మా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో చర్చలను సఫలమయ్యాయి రాష్ట్రంలో వివిధ ఐటిడిఏ పనిచేస్తున్నటువంటి గిరిజన కాంట్రాక్టు ఉపాధ్యాయులు 19 రోజుల సమ్మెకు మంత్రి సీతక్క హామీతో తిరిగి రాష్ట్రవ్యాప్తంగా విధుల్లో చేరాము.

# ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం

- నూజివీడులో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి
- ఈ ఏడాది రూ. 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం అమలు
- ఏలూరు జిల్లాలో 19 కళాశాలకు చెందిన 3,734 మంది విద్యార్థులకు ప్రయోజనం




ఏలూరు, సూర్య బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుగా ఈఏడాది 27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ. 85.84 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేయనున్నదని రాష్ట్ర గృఎహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. శనివారం నూజివీడు ముడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం కృఎషి చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృఎద్ధి పరుస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొంది తద్వారా తమ కుటుంబాలను బాగా చూచుకోవాన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యానభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకోసం ఈఏఢాది రూ. 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు. అదే విదంగా ఏలూరు జిల్లాలో 19 జూనియర్ కళాశాలల్లో 3,734 మంది విద్యార్థులు ఉన్నారని వారిలో నూజివీడు జూనియర్ కళాశాలలో 410 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను దిర్చిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూల్స్ ప్లెస్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న 2 లక్షల మందికి పైగా ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. భోదనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక,గైడెన్స్ అండ్ మోనాటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఎంసెట్, నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు, ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను విద్యార్థులకు అందజేయనున్నట్లు రాష్ట్ర మంత్రి పార్థసారధి తెలిపారు. అదే విధంగా మనబడి–మన భవిష్యత్ పదకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాధించగా ఇందుకోసం ఇప్పటివరకు రూ. 169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానున్నదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయబోతున్నామన్నారు.విద్యాతోపాటు అనేక అభివృఎద్ధి పనులను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న సంక్రాంతి నాటికి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు రోడ్ల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితులకు న్యాయంచేస్తామని చెప్పి నేడు ఆ మాటను గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారన్నారు. ఈ మేరకు సంక్రాంతి కానుకగా 10 వేల మంది పోలవరం నిర్వాసితులకు పరిహారంగా ఒకేరోజు రూ. 815 కోట్లు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

## భారతావనిని వణికిస్తున్న

# చలి పులి

### జమ్ము, కాశ్మీర్, ఢిల్లీలలో పరుచుకున్న మంచు దుప్పటి
### రాజస్థాన్‌తో సహా పలు ప్రాంతాలలో మంచు వర్షాలు
### తెలుగు రాష్ట్రాలలో సైతం చల్లని గాలులతో గజగజ





**చలికి భారతం గజగజ వణుకుతున్నది. జమ్ము, కశ్మీర్, హిమా చ ల్ ప్రదేశ్ ల లో భారీగా మంచు కురుస్తున్నది. దీంతో పంజాబ్, హర్యానా సహా ఉత్తర భారతంలో చలి తీవ్రత పెరిగింది. దేశంలోని పలు చోట్ల ఉష్ణోగ్రత లు కనిష్ఠం నమోదవుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు మైనస్ మూడు డిగ్రీలకు చేరాయి. చలికి ఇప్పటి కే జమ్ము-కశ్మీర్ లోని దాల్ సరస్సు సహా పలు నదులు గడ్డకట్టాయి ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదయాన్నే రహదారులను పొంగమంచు కమ్మేస్తోంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్థానికులు సైతం చలిమంటలతో తమ రోజును ప్రారంభిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

దేశంలో ఒక్కసాగిగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలిపులి పంజా విసు-రుతుండటంతో జనం గజగజ వణికిపోతున్నారు. దేశవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీ సెల్సియస్ దిగువకు పడిపోయాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే 15 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఐఎండీ వెల్లడించింది. పైగా గత కొన్ని రోజుల నుంచి చలి ప్రతాపం కొనసాగుతుండటంతో దాని నుంచి తమను తాము కాపాడుకోవడం కోసం ఉదయాన్నే చలిమంటలు వేసుకుంటున్నారు.

హిమాచల్ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్ప్రదేశ్లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్ఫార్మర్లకు అంతరాయం ఏర్పడిరదని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిరదని తెలిపింది. హిమాచల్ప్రదేశ్లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది.



### జమ్ములో

జమ్ముకాశ్మీర్లోని శ్రీనగర్లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోద్కెంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3 డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి.

## గడ్డకట్టిన దాల్ సరస్సు..

భూతల స్వర్గం జమ్మూకశ్మీర్ మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీంతో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సులో చలి తీవ్రతకు లోపలిభాగంలోని నీరు గడ్డకడుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయిలో నమోదవడంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు



కశ్మీర్లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది.


### రాజస్థాన్ లోనూ

రాజస్థా న్ లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది. పంజాబ్, హరియాణాల్లోనూ శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దిల్లీని పొగమంచు కప్పేసింది. దిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచు దట్టంగా కురుస్తూ.. 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 334గా నమోద్కెంది.

### హైదరాబాద్‌లో చలి పంజా

%హైదరాబాద్ నగరంను మరోసారి చలి వణికిస్తోంది. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత.. మళ్లీ వణుకు పుట్టిస్తోంది. ఒక్కసారిగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తీవ్రమైన చలి ఉండటంతో హైదరాబాద్ నగర వాసులు ఉదయం బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. .

## నిలచిన విమాన సర్వీసులు




దేశ రాజధాని దిల్లీలో తీవ్ర పొగమంచు కారణంగా వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. రైల్వే సేవలకు కూడా అంతరాయం కలిగింది. దిల్లీ ఎయిర్పోర్టు లో విజిబిలిటీ సున్నా కు పడిపోయింది. దీంతో విమానాశ్రయంలో సేవలకు తాత్కాలికంగా నిలిపివేశారు. ఫలితంగా దాదాపు 200లకు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా.. మరో 30 విమానాలను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. "పొగమంచు కారణంగా ఎయిర్పోర్టులో విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. విమాన సమయాల కోసం ప్రయాణికులు ఎప్పటికప్పుడు సంబంధిత ఎయిర్లైన్లను సంప్రదించాలి" అని ఎయిర్పోర్టు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. అటు ఇండిగో, ఎయిర్ఇండియా సంస్థలు కూడా ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి.అటు కోల్కతా, చండీగఢ్, అమృత్సర్, జైపుర్ సహా ఉత్తర భారతం లోని పలు విమానాశ్రయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కోల్కతా ఎయిర్పోర్టులో 25 విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. మరోవైపు, రైల్వే సేవలు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి. మంచు కారణంగా దిల్లీకి వెళ్లే దాదాపు 50కి పైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్, కర్నాల్, గాజియాబాద్ తదితర ప్రాంతాల్లో ఎదురుగా ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి ఉంది. దీంతో వాహనాల రాకపోకలపై ప్రభావం పడి పలుచోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దిల్లీలో శనివారం తెల్లవారుజామున 10.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇప్పటికే వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనవరి 8వ తేదీ వరకు దేశ రాజధానిలో మంచు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మధ్యలో తేలికపాటి వర్షాలు కూడా పడొచ్చని తెలిపింది.

## తెలుగు రాష్ట్రాలలో



: తెలుగు రాష్ట్రాల ప్రజలను చలిపులి వణికిస్తోంది.. గణనీయంగా ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ప్రజలు బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం 5గంటల నుంచి చలి విరుకుపడుతుండటంతో పాటు ఉదయం 10గంటల వరకు ఇదే రీతిలో చలిగాలులు వీస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏపీలో ఉత్తరకోస్తా, రాయలసీమల్లో చలి వణికిస్తోంది. పలు ప్రాంతాల్లో రాత్రి పూట కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఎనిమిది డిగ్రీల వరకు తక్కువగా నమోదు అవుతున్నాయి. ఉదయం పది గంటలలోపు, సాయంత్రం ఆరు గంటల తరువాత ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్వెటర్స్, మాస్కు ధరించి పనులకు వెళ్తున్నారు. ఉత్తర భారత నుంచి వీస్తున్న శీతల గాలుల ఉధృతితో తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. మరో రెండు రోజులు వీటి ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్, మెదక్, రామగుండం, హన్మకొండ, హైదరాబాద్లలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటున్నా, రాత్రి సమయంలో మంచుతో వాతావరణం బాగా చల్లబడుతోంది. మరోవైపు అతి శీతల గాలులు హైదరాబాద్ వాసులను వణికిస్తున్నాయి. ఉత్తర, ఈశాన్య భారతం నుంచి వీస్తున్న చలిగాలులతో వాతావరణం పొడిగా మారింది. ఇక రాత్రివేళ ఉష్ణోగ్రతలు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయాయి. చలి తీవ్రత మరో రెండురోజులు ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోవైపు మధ్యాహ్నం సమయంలోనూ చల్లటి ఈదురు గాలులు వీస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# చాహల్- ధనశ్రీ విడిపోతున్నారా..?



భారత స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ – ధనశ్రీ వర్మ విడాకులకు సిద్ధమవుతున్నారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీరిద్దరూ ఇన్స్టాగ్రామ్లో ఒకరినొకరు అన్ఫాలో చేసుకున్నారు. చాహల్ తన ఖాతా నుంచి సతీమణి ఫొటోలను తొలగించాడు. దీంతో వీరిద్దరూ కచ్చితంగా విడిపోతారనే ఊహగానాలు మరింత బలపడ్డాయి. అయితే.. చాహల్ను ఇన్స్టాలో అన్ఫాలో చేసినప్పటికీ అతడితో ఉన్న ఫొటోలను మాత్రం ధనశ్రీ తొలగించలేదు. "వారిద్దరూ కచ్చితంగా విడాకులు తీసుకోనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించేందుకు కాస్త సమయం పడుతుంది. అయితే.. వీరిద్దరూ విడిపోయేందుకు కచ్చితమైన కారణాలు తెలీదు" అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

కాగా.. ముంబయికి చెందిన డెంటిస్ట్, కొరియోగ్రాఫర్ అయిన ధనశ్రీ వద్ద చాహల్ డ్యాన్స్ క్లాసులకు వెళ్లేవాడు. అలా వారి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. వీరు విడాకులు తీసుకుంటున్నారంటూ వార్తలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత స్పందించిన చాహల్ తాము విడిపోవడం లేదని తెలిపాడు. కానీ, తాజాగా భార్య ఫొటోలను తొలగించడంతో మరోసారి వీరి విడాకుల అంశం నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది.

# ముగిసిన 2వ రోజు.. ఆట

**6 వికెట్లు కోల్పోయిన భారత్.. 145కు చేరిన ఆధిక్యం**

**మరోసారి టీమిండియా టాప్ ఆర్డర్ బ్యాటర్స్ ఘోరంగా విఫలం**

**తుఫాన్ ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61 పరుగులతో ఆకట్టుకున్న రిషబ్**





సిడ్నీలో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్లో 6 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. దీంతో ఆస్ట్రేలియాపై 145 పరుగుల ఆధిక్యం సాధించింది. అంతకుముందు ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్లో 181 పరుగులకు ఆలౌటైంది. 9/1 స్కోరుతో శనివారం రెండో రోజు ఆట ప్రారంభించిన కంగారూ జట్టు 172 పరుగుల వద్ద చివరి 9 వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్కు తొలి ఇన్నింగ్స్లో 4 పరుగుల ఆధిక్యం లభించింది.

నితీష్ రెడ్డి (4 పరుగులు), విరాట్ కోహ్లీ (6 పరుగులు), యశస్వి జైస్వాల్ (22 పరుగులు), కేఎల్ రాహుల్ (13 పరుగులు), శుభ్మన్ గిల్ (13 పరుగులు)లు మరోసారి తీవ్రంగా నిరాశ పరిచారు. అయితే, రిషబ్ పంత్ (61) మాత్రం తన తుఫాన్ ఇన్నింగ్స్తో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో బోలాండ్ 4 వికెట్లు, కమిన్స్, వెబ్ స్టర్ తలో వికెట్ పడగొట్టారు.

ఆస్ట్రేలియా జట్టు తరపున తొలి ఇన్నింగ్స్లో బ్యూ వెబ్స్టర్ అత్యధిక స్కోరు 57 పరుగులు చేశాడు. స్టీవ్ స్మిత్ 33, సామ్ కొన్స్టాస్ 23 పరుగులు చేశారు. భారత బౌలర్లలో ప్రముఖ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ చెరో 3 వికెట్లు తీశారు. జస్ప్రీత్ బుమ్రా, నితీష్ కుమార్ 2–2 వికెట్లు తీశారు. శుక్రవారం మ్యాచ్లో తొలిరోజు భారత జట్టు తొలి ఇన్నింగ్స్లో 185 పరుగులకు ఆలౌటైంది. 5 టెస్టుల సిరీస్లో ప్రస్తుతం ఆతిథ్య జట్టు 2–1 ఆధిక్యంలో ఉంది.

**సిడ్నీ టెస్టుకు ఇరు జట్లు..**

**భారత్:** జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

**ఆస్ట్రేలియా:** పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్స్టాన్స్, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్స్టర్, అలెక్స్ కారీ (వికెట్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

ఆసీస్‌పై యశస్వి అదిరిపోయే స్టార్టింగ్..

## తొలి భారత బ్యాటర్‌గా ఘనత



సిడ్నీ టెస్టులో భారత్ రెండో ఇన్నింగ్స్ కొనసాగుతోంది. నాలుగు పరుగుల స్వల్ప తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో బరిలోకి దిగిన టీమ్ఇండియాకు మొదటి ఓవర్లోనే అదిరిపోయే ఓపెనింగ్ దక్కింది. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్లోనే జైస్వాల్ నాలుగు బౌండరీలు బాదేశాడు. ఈ ఓవర్లో 16 పరుగులు రాబట్టడం గమనార్హం. దీంతో టెస్టుల్లో మొదటి ఓవర్లోనే అత్యధిక పరుగులు కొట్టిన భారత బ్యాటర్గా యశస్వి జైస్వాల్ ఘనత సాధించాడు. అయితే, దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన యశస్వి (22)ని స్కాట్ బోలాండ్ బౌల్డ్ చేశాడు. దీంతో తొలిసారి బ్యాటర్గా యశస్వి ఆసీస్ పర్యటన ముగిసినట్లే.

**నాలుగో భారత బ్యాటర్ గా :** అంతర్జాతీయ అరంగేట్రం చేసిన తర్వాత యశస్వి ఆస్ట్రేలియా పర్యటనకు మొదటిసారి వచ్చాడు. పెర్త్ టెస్టులో సెంచరీతోపాటు ఐదు టెస్టుల్లో 43.44 సగటుతో 391 పరుగులు చేశాడు. భారత్ తరపున టాప్ స్కోరర్ కాగా.. ట్రావిస్ హెడ్ (414లి) తర్వాత రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో తొలి సిరీస్లోనే ఎక్కువ పరుగులు చేసిన నాలుగో భారత బ్యాటర్గా నిలిచాడు. క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ (1977/78 సీజన్) 450 పరుగులు, వీరేంద్ర సెహ్వాగ్ (2003/04) 464 పరుగులు, మురళీ విజయ్ (2014/15) 482 పరుగులు సాధించారు.

**కోహ్లీ.. మళ్లీ అదే తంతు :** ఆస్ట్రేలియా పర్యటనలో బ్యాటర్గా విరాట్ కోహ్లీ (6) మరోసారి విఫలమయ్యాడు. తన బలహీనతను మరోసారి బయటపెట్టుకొని వికెట్ను సమర్పించాడు. బోలాండ్ బౌలింగ్లో ఆఫ్సైడ్ పడిన బంతిని కదిలించి స్లిప్లో స్మిత్కు విరాట్ క్యాచ్ ఇచ్చాడు. ఈ సమయంలో తీవ్ర అసహనంతో కోహ్లీ పెవిలియన్కు చేరాడు. ఐదు టెస్టుల సిరీస్లో విరాట్ తొమ్మిది ఇన్నింగ్స్లో 27.14 సగటుతో 190 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క సెంచరీ ఉంది. మిగతా మ్యాచుల్లో కనీసం హాఫ్ సెంచరీ మార్కును తాకకపోవడం గమనార్హం. ఇక రెండో ఇన్నింగ్స్లో భారత్ ఇప్పటికే టాప్–4 ఆర్డర్ వికెట్లను కోల్పోయింది.

# భారత జట్టు నుంచి రోహిత్ ఔట్?

# తప్పుకున్నాడా? తప్పించారా?

భారత జట్టుకు అనేక అద్భుతమైన విజయాలు అందించిన కెప్టెన్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ. ప్రపంచ వేదికపై భారత క్రికెట్ జట్టును ఛాంపియన్ గా నిలబెట్టాడు. అయితే, టెస్టు క్రికెట్‌లో అతను ఫామ్ కొనసాగించ లేకదపోతున్నాడు. గ్రౌండ్ లో పరుగులు రాబట్టలేకపోతున్నాడు. దీంతో అతను చివరికి అతని కెప్టెన్సీని స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు అప్పగించాల్సి వచ్చింది. అలాగే, జట్టులో స్థానం కోల్పోవాల్సి వచ్చింది.సిడ్నీలో జరుగుతున్న 5వ టెస్టు మ్యాచ్ లో రోహిత్ శర్మ ఆడకపోవడం పై క్రికెట్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ జరిగినట్టేనని పలు రిపోర్టులు పేర్కొంటున్నాయి. అలాగే, జట్టు నుంచి రోహిత్ శర్మను తప్పించారా? లేక అతనే తప్పుకున్నాడా? అనే కొత్త చర్చ మొదలైంది.

**బ్యాటింగ్, కెప్టెన్సీలో విఫలమైన రోహిత్ శర్మ :** భారత్, ఆస్ట్రేలియాల మధ్య చివరిదైన 5వ టెస్ట్ సిడ్నీలో మొదలైంది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ టెస్టో రోహిత్ శర్మ ఉండరనీ, బుమ్రా కెప్టెన్గా వ్యవహరిస్తారని వార్తలు వచ్చాయి. అందుకు అనుగుణంగానే రోహిత్ శర్మ ప్లేయింగ్ 11 లో లేరు. మొదటి టెస్టుకి కెప్టెన్గా ఉన్న బుమ్రా, చివరి టెస్టో మళ్ళీ కెప్టెన్ అయ్యారు. సిడ్నీ టెస్టుకి రోహిత్ శర్మ లేకపోవడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే ఈ సిరీస్లో రోహిత్ శర్మ బ్యాటింగ్లో ఘోరంగా విఫలమయ్యారు. 6 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశారు. అదేవిధంగా కెప్టెన్సీలో కూడా విఫలమయ్యారు. ఇది భారత జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపింది. ఫీల్డింగ్ సెట్ చేయడంలోనే కాకుండా బౌలర్లను మార్చడంలో కూడా రోహిత్ శర్మ తడబడ్డారు. దీంతో ఆయన టీంలో ఉండరని అందరూ ఊహించారు. కానీ ఆయన్ని తప్పించారా లేక ఆయనే తప్పుకున్నారా అనేది తెలియదు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ శర్మ 3 టెస్టులు ఆడిన 5 ఇన్నింగ్స్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు.37 ఏళ్ల రోహిత్ శర్మ ఈ ఇన్నింగ్స్ ఆటలో సౌకర్యవంతంగా కనిపించలేదు. అలాగే, అతనికి తెలిసిన షాట్లను కూడా ఆడలేకపోయాడు. 2024లో టెస్టు క్రికెట్లో మొత్తం 14 మ్యాచ్లు ఆడిన రోహిత్ శర్మ 26 ఇన్నింగ్స్లో 24.76 సగటుతో 619 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో జట్టులో స్థానం కోల్పోయాడు.

**రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు – గంభీర్ అలా సూటిగానే చెప్పారా?**

మరీ ముఖ్యంగా మెల్బోర్న్ టెస్ట్ ఓటమి తర్వాత రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వచ్చాయి. క్రికెట్ లవర్స్ తో పాటు మాజీ క్రికెటర్లు కూడా రోహిత్ శర్మ పై విమర్శలు గుప్పించారు. అలాగే, విరాట్ కోహ్లీపై కూడా హాట్ కామెంట్స్ చేస్తున్నారు. జట్టు ప్రదర్శన నేపథ్యంలో టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం హీటెక్కిందని రిపోర్టులు పేర్కొన్నాయి.

టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సూటిగానే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై గరంగరం అయ్యాడని సంబంధిత కథనాలు పేర్కొన్నాయి. 'సిడ్నీలో జరిగే చివరి టెస్టో నువ్వు ఉండవు' అని రోహిత్ శర్మ నేరుగా చెప్పారనీ, ఆయన్ని తప్పించారని వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో రోహిత్ శర్మను భారత జట్టు నుంచి తప్పించలేదనీ, జట్టు ప్రయోజనాల నేపథ్యంలో ఆయనే స్వయంగా తప్పుకున్నారని వార్తలు వచ్చాయి.

**రోహిత్ జట్టులో లేకపోవడం గురించి జస్ప్రీత్ బుమ్రా ఏం చెప్పారంటే?**

పలు మీడియా నివేదికల ప్రకారం.. మెల్బోర్న్ టెస్ట్ ఓటమితో మనస్తాపం చెందిన హిట్ మ్యాన్ రోహిత్ శర్మ.. ఇక తాను జట్టుకు భారం కాకూడదని భావించి స్వయంగా తప్పుకున్నారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చివరి టెస్టో రోహిత్ శర్మ లేకపోవడంపై కెప్టెన్ గా కొనసాగుతున్న జస్ప్రీత్ బుమ్రా వివరణ ఇచ్చారు. రోహిత్ జట్టులో ఎందుకు లేరనే సమాచారం అందించారు. 5వ టెస్టో కెప్టెన్ వ్యవహరిస్తున్న స్టార్ బౌలర్ బుమ్రా టాస్ తర్వాత మమాట్లాడుతూ.. "మా కెప్టెన్ రోహిత్ శర్మ తన నాయకత్వ లక్షణాలను చూపించారు. ఈ మ్యాచ్లో ఆయన విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇది జట్టులో ఐక్యత, స్వార్థం లేకపోవడాన్ని చూపిస్తుంది. టీంకి ఏది మంచిదో అదే చేస్తాం" అని అన్నారు.

**రిటైర్మెంట్ పై ఏం మాట్లాడని రోహిత్ శర్మ**


అంటే బుమ్రా చెప్పిన వివరాల ప్రకారం.. భారత జట్టు నుంచి రోహిత్ శర్మ తప్పుకున్నారని అర్థమవుతుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టైటిల్ ను నిలబెట్టుకోవాలంటే భారత జట్టు విజయం అవసరం. ఇలాంటి కీలక మ్యాచ్ కు ఫామ్ తో ఇబ్బంది పడుతున్న తాను జట్టు ప్రదర్శనకు, జట్టుకు భారం కాకూడదని తప్పుకున్నట్టు స్పష్టమవుతోంది.

అయితే, బుమ్రా కామెంట్స్ తో సంబంధం లేకుండా రోహిత్ శర్మ గురించి సోషల్ మీడియాతో పాటు క్రికెట్ సర్కిల్ లో హాట్ హాట్ చర్చలు జరుగుతున్నాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకుంటున్నారనే టాక్ నడుస్తోంది.



టెస్ట్ క్రికెట్లో మెల్బోర్న్ టెస్ట్ రోహిత్ శర్మ ఆడిన చివరి టెస్ట్ అయ్యే అవకాశం ఉందని పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే, తన టెస్టు క్రికెట్ కెరీర్ రిటైర్మెంట్ పై వస్తున్న వార్తలు రోహిత్ శర్మ గానీ, భారత జట్టు గానీ స్పందించలేదు. ఇక తాను జట్టులో లేకపోవడం గురించి బుమ్రా చెప్పిన దానిపై రోహిత్ శర్మ ఎలా స్పందిస్తారో చూడాలి

## బుమ్రా బౌలింగ్ చేయడం కష్టమేనా



బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియా తో జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియాకి ఊహించని షాక్ తగిలింది. ఈ చివరి టెస్ట్ కి కెప్టెన్ గా వ్యవహరిస్తున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడ్డాడు. సిడ్నీ టెస్ట్ లో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేస్తూండగా బుమ్రా మైదానం వీడాడు. స్కానింగ్ కోసం బుమ్రాని ఆసుపత్రికి తరలించారు.ప్రాక్టీస్ జెర్సీ వేసుకున్న బుమ్రా కారులో ఆసుపత్రికి వెళుతున్న ఓ వీడియో బయటకు రావడంతో.. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. అయితే మ్యాచ్ జరుగుతున్న సమయంలో బుమ్రాకి గాయమైనట్లుగా ఎక్కడ వీడియో కనిపించలేదు. కానీ అతడు మైదానాన్ని వీడడం, ఆసుపత్రికి తీసుకువెళుతున్న వీడియోలు మాత్రమే బయటకు వచ్చాయి.ఇక బుమ్రా మైదానాన్ని వీడడంతో ప్రస్తుతం కెప్టెన్ గా విరాట్ కోహ్లీ బాధ్యతలు చేపట్టాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నారు. అయితే బుమ్రా స్కానింగ్ కి వెళ్లడం పై అభిమానులలో ఆందోళన నెలకొంది. స్కానింగ్ తరువాత బుమ్రా పరిగెత్తుకుంటూ మెట్లు ఎక్కి డ్రెస్సింగ్ రూమ్ కి వెళ్లడం చూస్తే పెద్ద గాయం ఏమీ కాలేదని తెలుస్తోంది. అయితే బూమ్రాకు ఏమైంది..? అనే విషయంపై అప్డేట్ ఇచ్చాడు ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ.బుమ్రా వెన్ను నొప్పితో బాధపడుతున్నాడని.. స్కానింగ్ కోసమే ఆసుపత్రికి వెళ్లాడని తెలిపారు. వైద్య బృందం బుమ్రా పరిస్థితిని పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మరింత స్పష్టత వస్తుందని ప్రసిద్ధ్ కృష్ణ పేర్కొన్నారు. రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేయడానికి అతను సిద్ధంగా ఉన్నాడని.. కానీ బౌలింగ్ చేయాలా..? లేదా..? అనేది ఆదివారం బుమ్రా పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నాడు.

తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్ లో బుమ్రా తిరిగి ఆడకపోతే మాత్రం అది భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. రెండో రోజు ఆట ఆరంభంలోనే లబుషేన్ వికెట్ పడగొట్టి బుమ్రా టీమ్ కి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్ లో బుమ్రా కేవలం 10 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అందులో రెండు వికెట్లు పడగొట్టాడు. అంతే కాదు ప్రస్తుతం ఉన్న బౌలర్లలో బుమ్రా మాత్రమే కన్సిస్టెంట్ గా వికెట్లు పడగొడుతున్నాడు. దీంతో బుమ్రా త్వరగా కోలుకోవాలని భారత క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. మరోవైపు భారత జట్టు రెండవ ఇన్నింగ్స్ లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 141 పరుగులు చేసి 6 వికెట్లను కోల్పోయింది. ప్రస్తుతం టీమిండియా 145 పరుగుల లీడ్ లో కొనసాగుతోంది. 200 పరుగులకు పైగా లీడ్ సాధిస్తే ఈ టెస్ట్ లో భారత జట్టు విజయం సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం రవీంద్ర జడేజా 8, వాషింగ్టన్ సుందర్ 6 పరుగులతో నాటౌట్ గా క్రీజ్ లో ఉన్నారు.

# అప్పుడు గంభీర్.. ఇప్పుడు రోహిత్..



దూకుడైన ఆటగాడిగా పేరున్న గౌతమ్ గంభీర్ గతేడాది జులైలో భారత జట్టు కోచ్గా నియమితుడయ్యాడు. కానీ, కోచ్గా అతని ప్రయాణం అంత సాఫీగా సాగట్లేదు. ఆరంభంలోనే శ్రీలంక పర్యటనలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. లంకతో టీ20 సిరీస్ను భారత్ నెగ్గగా.. వన్డే సిరీస్ను కోల్పోయింది. తర్వాత రెండు, మూడు సిరీస్లో భారత విజయం సాధించింది. కానీ, స్వదేశంలో కివీస్తో జరిగిన టెస్ట్ సిరీస్లో వైట్వాష్ కావడం, ఇప్పుడు బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో 1–2తో వెనుకబడింది. దీంతో కోచ్గా గంభీర్ ఫెయిల్ అయ్యాడనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఉండాలంటే సిడ్నీ టెస్టులో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో పేలవ ఫామ్తో ఇబ్బందిపడుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ తుది జట్టులో ఉండటానికి గంభీర్ అంగీకరించలేదని, అందుకే రోహిత్ మ్యాచ్కు దూరమైనట్లు వార్తలొచ్చాయి. కానీ, ఫామ్లో లేనందున, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తానే నిర్ణయం తీసుకున్నానని రోహిత్ తాజాగా పేర్కొన్నాడు. అయితే, ఇప్పుడు కోచ్గా ఉన్న గంభీర్ కూడా ఒకసారి ఇలా పేలవ ఫామ్తో ఇబ్బంది స్వయంగా జట్టు నుంచి వైదొలిగాడు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆ విషయం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఐపీఎల్ 2018 సీజన్లో గంభీర్ దిల్లీ డేర్డెవిల్స్ (ప్రస్తుతం దిల్లీ క్యాపిటల్స్)కు కెప్టెన్గా ఉన్నాడు. సారథిగా ఉన్న అతడు బ్యాటర్గా విఫలమయ్యాడు. మొదటి ఆరు మ్యాచ్లో 85 పరుగులే చేయగా.. ఐదు మ్యాచ్లో దిల్లీ ఓటమిపాలైంది. దీంతో జట్టు పగ్గాలను శ్రేయస్ అయ్యర్కు అప్పగించారు. శ్రేయస్ కెప్టెన్సీలో కోల్కతా నైట్రైడర్స్తో జరిగిన మ్యాచ్లో దిల్లీ విజయం సాధించింది. గంభీర్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన కోలిన్ మున్రో 18 బంతుల్లో 33 పరుగులు చేశాడు.

గంభీర్ను తుది జట్టు నుంచి తప్పించలేదని, అతనే స్వయంగా ఆ నిర్ణయం తీసుకున్నాడని ఆ మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ పేర్కొన్నాడు. దాంతో అతడిపై తమకు మరింత గౌరవం పెరిగిందన్నాడు. తర్వాత గంభీర్ మ్యాచ్లు ఆడలేదు. అదే ఏడాది చివర్లో ఐపీఎల్తోపాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్కు వీడ్కోలు పలికాడు. అంతేకాదు ఐపీఎల్ 2018 సీజన్కు సంబంధించిన తన వేతనం రూ.2.8 కోట్లు కూడా తీసుకోలేదని అప్పట్లో వార్తలొచ్చాయి.

# శంకర్‌తో పని చేయడాన్ని ఎంతో ఎంజాయ్ చేశాను- రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ముంబైలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'శంకర్ తో సినిమా చేయడం నా అదృష్టం. ఆర్ఆర్ఆర్ టైంలో ఉన్నప్పుడే దిల్ రాజు నాకు శంకర్ సినిమా గురించి చెప్పారు. శంకర్ కథ చెబుతారు వినండి అని దిల్ రాజు అన్నారు. నేను వెంటనే షాక్ అయ్యాను. శంకర్ చెప్పిన కథ అద్భుతంగా అనిపించింది. ఆయన ప్రతీ విషయంలో ఎంతో పర్టిక్యులర్‌గా ఉంటారు. ప్రతీ దాన్ని ఎంతో పర్ఫెక్ట్‌గా చేయాలని చూస్తుంటారు. రాజమౌళి, శంకర్ ఇద్దరూ కూడా టాస్క్ మాస్టర్లే. సెట్‌లోకి నేను వచ్చినప్పుడు నన్ను కాకుండా నా హెయిర్‌ను చూశారు. ఆయన అనుకున్న దాని కంటే ఓ ఐదు శాతం తగ్గింది. అంత తీక్షణంగా ఆయన ప్రతీ ఒక్క విషయాన్ని పరిశీలిస్తుంటారు. ఆయనతో పని చేయడాన్ని నేను ఎంతగానో ఎంజాయ్ చేశాను. ఈ చిత్రంలో ఎస్ జే సూర్య అద్భుతంగా నటించారు. కియారాతో నేను చేసిన డ్యాన్సులు, పాటలు అందరినీ అలరిస్తాయి. మేం డల్లాస్‌లో చేసిన ఈవెంట్‌కు అంత రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు. డల్లాస్‌లో మాకు అపరిమితమైన ప్రేమ లభించింది. గేమ్ చేంజర్ సినిమా జనవరి 10న రాబోతోంది. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు.



# సూర్య సినిమా

suryachitramagazine@gmail.com

## 'సంక్రాంతికి వస్తున్నాం' నా జీవితంలో జరిగిన అద్భుతం - భీమ్స్ సిసిరోలియో

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.



**ఈ ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది ? మీరు ప్రాజెక్ట్ లోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు ? ఈ జర్నీ గురించి చెప్పండి ?**

ముందుగా తెలుగు ప్రేక్షకులుకు ధన్యవాదాలు. అనిల్ రావిపూడి 'పటాస్' సినిమాకి పని చేసే అవకాశం వచ్చింది. కానీ అప్పుడు కుదరలేదు. ఫైనల్ గా13 ఏళ్ల తర్వాత మళ్ళీ అనిల్ గారితో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. ఈ అవకాశం ఇచ్చిన అనిల్ కి ధన్యవాదాలు. దిల్ రాజు ప్రొడక్షన్ లో బలగం సినిమా చేశాను. సంగీత దర్శకుడిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్ళీ దిల్‌రాజు ప్రొడక్షన్‌లో వెంకటేష్ అనిల్‌తో కలిసి పని చేసే అవకాశం వచ్చింది. ఇదంతా పాటకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. పాట ద్వారా మీ అందరికీ చేరువైనందుకు ఆనందంగా వుంది. ధమాక, మ్యాడ్, బలగం, రజాకార్, టిల్లు స్క్వేర్ .. ఇలా వరుస హిట్స్ తర్వాత నాకు వచ్చిన గొప్ప అవకాశం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ గారితో కలసి పని చేయడం సందడిగా సంతోషంగా వుంటుంది. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు తెలుసుకున్నాను. ఈ సినిమా పాటలు ప్రతి ఇంట్లో, ప్రతి పల్లెలో వినిపిస్తున్నాయంటే.. అనిల్ కి సాహిత్యం, సంగీతంపై వున్న అభిరుచి దీనికి కారణం.

వెంకటేష్ సినిమాకి పని చేయడం దేవుని దయగా భావిస్తున్నాను. ఈ సినిమాలో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ స్వయంగా వెంకటేష్ ఆయనంతట ఆయనే వచ్చి పాడటం కూడా దేవుని దయగా భావిస్తున్నాను. అదో కలలా అనిపించింది. సంగీత దర్శకుడిగా ఇది నాకో ఎచీవ్మెంట్. వెంకటేష్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నా జీవితంలో ఓ అద్భుతం జరిగింది. ఆ అద్భుతం పేరు సంక్రాంతికి వస్తున్నాం. ఈ సినిమాలో గోదారి గట్టు సాంగ్ రమణ గోగుల పాడటం, ఆ పాట ఇప్పుడు ట్రెండింగ్ లో ఉంటూ 70 మిలియన్ వ్యూస్ క్రాస్ చేయడం ఆనందంగా వుంది. రమణ గోగుల నా పాట పాడతానని ఒప్పుకోవడం చాలా లక్కీగా భావించాను. మధుప్రియ కూడా అద్భుతంగా పాడారు. ఈ పాట ప్రతి ఇంట్లో వినిపించడం ఆనందంగా వుంది. అలాగే నేను పాడిన మీను సాంగ్ 17 మిలియన్ వ్యూస్ తో ట్రెండింగ్‌లో వుంది. అలాగే వెంకటేష్ పాడిన బ్లాక్ బస్టర్ సాంగ్ వైరల్ హిట్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా రీరికార్డింగ్ చేశాను. బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ ఎలా అయితే వుందో ఒక బ్లాక్ బస్టర్ సినిమాని తెలుగు ప్రేక్షకులు చూడబోతున్నారనే నమ్మకం వుంది. పాటలని ప్రేక్షకులు ఇంత గొప్పగా స్వీకరించిన విధానం బట్టి ఈ సినిమా ఉన్నతి ప్రగతి కనిపిస్తోంది. ఈ సినిమా చేయడం గర్వంగా వుంది.

## విజయ్ కనిష్క 'కలవరం'



విజయ్ కనిష్క, గరిమ చౌహన్ హీరో మరియు ఇంకో హీరోయిన్లుగా సిఎల్ఎన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, హనుమాన్ దర్శకత్వంలో వస్తున్న సినిమా కలవరం. లవ్ స్టోరీతో పాటు ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకి శశాంక్ కథని అందించగా సినిమాటోగ్రాఫర్‌గా వెంకట్ అలాగే మ్యూజిక్ అందించింది దేవిశ్రీ ప్రసాద్ దగ్గర బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేస్తూ ఉండే వికాస్ బాడిస. నేడే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమాలు చదలవాడ శ్రీనివాసరావు, సి కళ్యాణ్ చేతుల మీదుగా చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ కనిష్క మాట్లాడుతూ : మా నాన్నవిక్రమం తమిళ్‌లో ఎన్నో సినిమాలు దర్శకత్వం వహించారు. తెలుగులో వసంతం, చెప్పవే చిరుగాలి వంటి సినిమాలు కూడా దర్శకత్వం వహించారు. నా మొదటి సినిమా హిట్ లిస్ట్ చూసిన ప్రతి ఒక్కరూ తండ్రి పేరు నిలబెట్టారు నిలబెటవ్ అన్నారు. ఆ మాట నాకు చాలా ఆనందం ఇచ్చింది. ఇప్పుడు ఈ కలవరం కథ విన్నాక అంతకంటే ఎక్కువ ఎక్సైట్ అయ్యాను. శోభ డైరెక్టర్ హనుమాన్ మంచి ప్యాషన్‌తో ఈ కథని నాకు వినిపించారు.

## 'తండేల్' శివ శక్తి సాంగ్



యువ సామ్రాట్ నాగచైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూమొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లుఅరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ "బుజ్జి తల్లి" సెన్సేషనల్ హిట్ అయింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటిస్తోంది. ప్రోమోతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మేకర్స్ ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ "నమో నమః శివాయ" లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. మహాదేవ్ స్మరణతో కూడున్న శివశక్తి పాట బ్రెత్ టేకింగ్ మాస్టర్ పీస్. ఈ సాంగ్ డ్యాన్స్, డివొషన్, గ్రాండియర్ విజువల్‌తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసింది. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ కంపోజ్ చేసిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్ ఆకట్టుపడేస్తున్నాయి. ట్రాక్ పవర్ ఫుల్, భక్తి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. జొన్నవిత్తుల సాహిత్యం శివుని సర్వశక్తి, ఆధ్యాత్మికత సారాంశాన్ని అద్భుతంగా చూపించింది, అనురాగ్ కుల కర్ణి వోకల్స్ డైనమిక్‌గా వున్నాయి. హరిప్రియ సోల్ ఫుల్ వోకల్స్‌తో ఆకట్టుకుంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరొక హైలైట్, ఇది మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. డ్యాన్స్ ద్వారా భక్తి గాథను అందంగా వివరిస్తూ, శివునికి పవిత్రమైన బ్యాక్ డ్రాప్ లో కొరియోగ్రఫీ ఆకట్టుకుంది. 'లవ్ స్టోరీ'లో తమ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లీడ్ పెయిర్ నాగ చైతన్య, సాయి పల్లవి ఈ పాటలో మెస్మరైజ్ చేశారు.

## 'జాక్- కొంచెం క్రాక్'లో మరో వైవిధ్యమైన పాత్రతో వైష్ణవి చైతన్య



బేబి, లవ్ మీ వంటి చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన హీరోయిన్ వైష్ణవి చైతన్య ఇప్పుడు మరో క్రేజీ సినిమాలో సరికొత్త పాత్రతో మనల్ని మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. ఆ సినిమాయే 'జాక్- కొంచెం క్రాక్'. డీజే టిల్లు ఫ్రాంచైజీ చిత్రాల బ్లాక్‌బస్టర్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న సినిమా ఇది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కలయికలో సరికొత్త జోనర్‌లో 'జాక్- కొంచెం క్రాక్' మూవీ రూపొందుతోంది. ఇందులో వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా అలరించనుంది. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆమెకు విషెష్ తెలియజేస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో చూపరులను ఆకట్టుకునేలా వైష్ణవి చైతన్య లుక్ ఉంది. జాక్ - కొంచెం క్రాక్ చిత్రంలో ఆమె రోల్ మరింత డిఫరెంట్‌గా ఉంటుందని అందరూ భావిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ 'జాక్- కొంచెం క్రాక్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.

## "రాజు గారి దొంగలు" టీజర్ లాంఛ్



లోహిత్ కల్యాణ్, రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాజు గారి దొంగలు. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్‌పై నడిమింటి బంగారునాయుడు నిర్మిస్తున్నారు. దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు రాజు గారి దొంగలు సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, నటుడు జెమినీ సురేష్ అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ లోహిత్ రనల్ హిటాసో మాట్లాడుతూ - మా రాజు గారి దొంగలు టీజర్ లాంఛ్ కు వచ్చిన దామోదర ప్రసాద్ గారికి, బెక్కం వేణుగోపాల్ గారికి, జెమినీ సురేష్ గారికి థ్యాంక్స్. నేను డైరెక్టర్ కావాలని కలగన్నాను. మరో ప్రొడ్యూసర్ దగ్గరకు వెళ్తే సినిమా అవకాశం ఇచ్చేందుకు ఎంత టైమ్ పడుతుందో తెలియదు. నా డ్రీమ్ ను, నన్ను నమ్మి మా నాన్న ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలాగే నా ఫ్రెండ్స్ అంతా ఈ మూవీలో నటించారు.

## 'మార్కో' కి మంచి విజయాన్ని అందించిన ఆడియన్స్ కి థాంక్ యూ- ఉన్ని ముకుందన్

ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'మార్కో'. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. మలయాళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేసింది. జనవరి 1న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తెలుగులో తొలి రోజు హయ్యస్ట్ వసూళ్లు సాధించిన మలయాళం మూవీగా నిలిచింది. ఈ సందర్భంగా హీరో ఉన్ని ముకుందన్ మార్కో విశేషాల్ని పంచుకున్నారు.



**మార్కోతో బిగ్ సక్సెస్ అందుకున్నారు.. ఎలా అనిపిస్తోంది ?**

చాలా సంతోషంగా వుంది. సినిమాకు సపోర్ట్ చేసి ఘన విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఆడియన్స్ కి మంచి ఎంటర్ టైన్మెంట్ అందించడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను.

**ప్రేక్షకుల రెస్పాన్స్ చూసినప్పుడు మీ రియాక్షన్ ఏమిటి ?**

వెరీ ఓవర్వెల్మింగ్ ఫీలింగ్. చాలా హార్డ్ వర్క్ చేశాం. ఫైట్ సీక్వెన్స్ ఎప్పుడూ రిస్క్ తో కూడుకున్నవే. నేను ఎలాంటి డూప్స్ ఉపయోగించలేదు. సినిమా సర్టిఫికేట్ పొందినందున ప్రొడక్షన్ విషయంలో కూడా చాలా రిస్క్ ఉంది, కానీ ఇప్పుడు సర్టిఫికేట్ పొందిన సినిమాతో 100కోట్ల క్రాస్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది.

**షూటింగ్ సమయంలో ఈ స్థాయి విజయాన్ని ఊహించారా?**

ఊహించాను. యావత్ దేశం సినిమాను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాను. కాలం మారుతోంది. మా ప్రొడక్షన్ క్యాలిటీ అగ్రస్థానంలో ఉంది.

**సినిమాలో మీ పాత్ర కోసంఎలా సిద్ధమయ్యారు?**

ఇది స్పిన్-ఆఫ్, కాబట్టి నాకు పాత్ర గురించి ఒక ఐడియా ఉంది. ఈ మూవీని టీమ్ చాలా ఉత్సాహంగా చేసింది. నా పెద్ద సపోర్ట్ నా బ్రదర్ షరీఫ్ ముహమ్మద్.

**మీ పాత్ర కోసం ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు?**

యాక్షన్ భాగాన్ని షూట్ చేస్తున్నప్పుడు నేను గాయపడకుండా చూసుకోవాలనుకున్నాను. అందరూ దాని కోసం ప్రార్థించారు. ఏదైనా గాయం అయితే షూట్ ఆగిపోతుంది. అదృష్టవశాత్తూ అన్నీ బాగానే జరిగాయి. క్యారెక్టర్ కోసం మంచి ఫిజిక్ ని రెడీ చేయాల్సి వచ్చింది. బిల్ట్‌ని మెయింటెయిన్ చేయడం ఛాలెంజింగ్ గా అనిపించింది.

## విజయ్ సేతుపతి రిలీజ్ చేసిన 'కోర' టీజర్

యాక్షన్ జానర్, పీరియాడిక్ డ్రామాతో వస్తున్న చిత్రాలకు ఇప్పుడు పాన్ ఇండియా వైడ్‌గా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇలాంటి తరుణంలోనే కన్నడ నుంచి మరో యాక్షన్ మూవీ రాబోతోంది. ఒరాటశ్రీ దర్శకత్వంలో సునామీ కిట్టి హీరోగా 'కోర' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ బ్యానర్ల మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ కోర మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ మూవీ టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తూ టీంకు అభినందనలు తెలిపారు. ఇక కోర టీజర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో సరైన పాన్ ఇండియన్ మూవీలా కోర తెరకెక్కింది. టీజర్‌లో చూపించిన విజువల్స్, కెమెరా వర్క్, ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కు ఐ ఫీస్ట్‌లా ఉంటుంది.



త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# విడుదల చేసిన స్ట్రెయిగ్ ఫిల్మ్స్ వివరాలు-2024

| రిలీజ్ డేట్ | మూవీ | ప్రొడ్యూసర్ | కంపెనీ | డైరెక్టర్ | మ్యూజిక్ | ఆర్టిస్ట్ |
|---|---|---|---|---|---|---|
| 86. 17.05.2024 | నాటారత్నలు | నర్రా శివ నాగేశ్వరరావు | ఎవరెస్ట్ ఎంటర్టైన్మెంట్స్ | శివ నాగు | ఎల్. ఎం. ప్రేమ్ సుదర్శన్ రెడ్డి, | ఇనాయ సుల్తానా |
| 87. 17.05.2024 | దర్శిని లీలాపల్లి | వెంకట సూర్యం | వి4 సినీ క్రియేషన్స్ ప్రదీప్ | అల్లు ప్రవీణ్ | జైరాజ్ వికాస్ కనక | పప్పాల శాంతి ప్రియా |
| 88. 17.05.2024 | అక్కడా వరు ఇక్క ఊరు | త్రివిక్రమ రావు | కుందుర్తి సాయి విజ్జీ | త్రివిక్రమ రావు | | |
| 89. 24.05.2024 | సిల్క్ సారీ | కమలేష్ కుమార్ | చాహత్ ప్రొడక్షన్స్ | టి. నాగేందర్ వరికుప్పాల | యాదగిరి గౌడ్ | వాసుదేవ్ రావు, రీవా చౌదరి, ప్రీతి గోస్వామి |
| 90. 24.05.2024 | డైరెక్టరీ ఫెలో | శాంతి బాబు | గూడూరు రాజ్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ | ఆదారి మూర్తి | సాయి డాక్టర్ సతీష్ కుమార్ | నిక్కీషా రంగ్వాలా, స్మిమితి |
| 91. 24.05.2024 | రాజు యాదవ్ | కె. కృష్ణమాచారి | హర్షవర్ధన్ రామేశ్వర్ | సురేష్ బొబ్బిలి గెటప్ | | శ్రీను, అంకిత |
| 92. 24.05.2024 | పెద్ద సోదరుడు | రవుల వెంకటేశ్వరరావు | కె. ఎస్. శంకరరావు లైట్ హౌస్ | సినీ మ్యాజిక్ సుబ్బారావు | గోసాంగి డిఎం ఝా | శివ కాంతమనేని, శ్రీ సూర్య, పాఖీ హెగ్డే, ప్రీతి సుఖ్లా |
| 93. 25.05.2024 | లవ్ మి | వి. వేంకటరమణ రెడ్డి | దిల్ రాజు ప్రొడక్షన్స్ | ఎల్ఎల్పి అరుణ్ | భీమవరపు ఎంఎం కీరవాణి | ఆశిష్, వైష్ణవి చైతన్య, సిమ్రాన్ |
| 94. 24.05.2024 | సి డి అన్నం | ముద్దు కృష్ణ | ఎస్ఎస్సిఎం ప్రొడక్షన్స్ | కృష్ణ అన్నం | ఆర్ఆర్ ధ్రువన్ | విశ్వనాథ్, మహేష్ వి, ఆధ శర్మ |
| 95. 31.05.2024 | గోదావరి గాంగ్స్ | సూర్యదేవర నాగవంశి | సితార ఎంటర్టైన్మెంట్స్ | కృష్ణ చైతన్య | యువన్ శంకర్ రాజా | విశ్వక్సేన్, నోరా ఫతేహి, నేహా |
| 96. 31.05.2024 | భజే వయోవేగం | వి. వంశీకృష్ణ రెడ్డి | యు. వి. సత్యనారాయణ్ రాజు | వి. విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి క్రియేషన్స్ | ప్రశాంత్ రెడ్డి రాధన్ | కార్తికేయ గుమ్మకొండ, రాహుల్ |
| 97. 31.05.2024 | గేమ్ గణేశ | కరుమంచి | వంశీకృష్ణ | హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ పి. లిమిటెడ్, | ఉదయ్ బొమ్మిసెట్టి | చైతన్ భరద్వాజ్ ఆనంద్ |
| 98. 07.06.2024 | రక్షణా ఠాకూర్ | ప్రదీప్ | హరిప్రియ ప్రొడక్షన్స్ | ప్రదీప్ ఠాకూర్ | మహతి స్వర సాగర్ | మానస్ నాగులపల్లి, పాయల్ |
| 99. 07.06.2024 | PREMINCHODHU | షిరిన్ సైరమ్ షిరిన్ | సైరమ్ కేఫ్ షిరిన్ సైరమ్ | చైతన్య స్రవంతి | అనురూప్ రెడ్డి, | సారిక బోగా, మానస ఎడిడా, |
| 100.07.06.2024 | మానం T.G. | విశ్వప్రసాద్ | కె. ఎస్. వివేకానంద పీపుల్ మీడియా ఫ్యాక్టరీ | ఎల్ఎల్పి హెషమ్ | అబ్దుల్ వహాబ్ | సర్వానంద్, రాహుల్ రవీంద్రన్, |
| 101.07.06.2024 | సత్యభామ | తిక్కా శశికళన్ | ఔరమ్ ఆర్ట్స్ | సుమన్ చిక్కాలా | శ్రీచరణ్ పాకాలా | నవీన్ చంద్ర, కాజల్ అగర్వాల్ |
| 102.07.06.2024 | OC | విష్ణు శరణ్ | బోంపల్లి కౌండిన్య ప్రొడక్షన్స్ | కిరణ్ మరియు | విష్ణు భోలె షావళి | హరీష్ బొంపల్లి, మాన్యా సలాడి |
| 103.07.06.2024 | గోల్డ్ నం. 1 | బోదపతి పేధ కృష్ణ | శ్రీ లక్ష్మి సమ్మక్క క్రియేషన్స్ బోదపతి | కృష్ణ చెన్నై | సత్యం | కోనపల్లి గోపికృష్ణ, నంద ఆధితి |
| 104.07.06.2024 | నమో | ప్రశాంత్ అలకుంటా | శ్రీనేత్రా క్రియేషన్స్ | ఆదిత్య రెడ్డి | కుందూరు క్రాంతి | ఆచార్య వద్లూరి విశ్వనాథ్ |

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.